నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
1
శనివారం | 16 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

## బెల్లె భూమయ్యకు అండగా ఉంటాం..



నవతెలంగాణ-తొగుట

అనారోగ్యంతో బాధపడుతున్న బెల్లె భూమయ్యకు అండగా ఉంటానని ఎంపీ భరోసా కల్పించినట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని పెద్దమాసాన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బెల్లె మహేందర్ తండ్రి భూమయ్యకు కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధ పడుతున్నాడన్నారు. అయితే గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఆయన్ను చేర్పించారన్నారు. దీంతో గాంధీ ఆసుపత్రికి వెళ్లి భూమయ్యను పరామర్శించామని.. ఈ విషయాన్ని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లా మన్నారు. దీంతో ఆయన వెంటనే స్పందించి.. భూమయ్యకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సూప రింటెండెంట్‌కు ఫోన్ చేసి ఆదేశించారన్నారు. భూమయ్యకు అండగా ఉంటామని ఎంపీ హామీ కూడా ఇచ్చారన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల 15 మంది కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. క్యాంపు కార్యాలయంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దినదినా అభివృద్ధి చెందిందని.. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. 'మా బలం మా బలగం ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్' అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, గాంధీనగర్ సర్పంచ్ దుండ్ర భారతి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 33శాతం రిజర్వేషన్లపై తీర్మానం చేసినందుకు కేసీఆర్‌కు ధన్యవాదాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

బీసీలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు పెట్టాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ తీర్మానం చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరయ్య యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 80 కోట్ల జనాభా కలిగి.. తమ వృత్తులను తర తరాలుగా నిర్వహిస్తూ దేశ సంపద సృష్టిలో కీలక భాగస్వాములైన బీసీలకు చట్ట సభల్లో ఇప్పటి వరకు రిజర్వేషన్‌లు లేక తమ గొంతును, సమస్యలను వినిపించలేక పోయారన్నారు. కానీ వారికి సముచిత స్థానం కల్పించాలని బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ సీఎం కేసీఆర్ పార్లమెంటరీ పార్టీలో తీర్మానం చేయడం చారిత్రక విషయమన్నారు.



## మృతుడి కుటుంబాలను పరామర్శించిన పొన్నం

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని అంతకపేట గ్రామంలో ఈ మధ్యకాలంలో మృతి చెందిన రాయిరెడ్డి లింగారెడ్డి, మెరుగు నారాయణ కుటుంబాలను మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, చిత్తారి రవీందర్, అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, అంతక పేట గ్రామ శాఖ అధ్యక్షులు కాశబోయిన రవి, ఉపాధ్యక్షులు శైలేంద్ర, రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్, మదనపురం రాజు సలింద్ర సంపత్, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఐటిఐ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-కొండపాక

ఐటీఐ కళాశాలలో ప్రవేశం కోసం ఈనెల 20 వరకు 4వ విడత అవకాశం ఉన్నదని కుకునూరుపల్లి ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు. ఈనెల 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారికి 23 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఇంటర్వ్యూకు హాజరైన వెంటనే కళాశాలలో చేరవచ్చన్నారు.



## కాలనీల అభివృద్ధికి నిరంత కృషి

నవతెలంగాణ-అమీన్‌పూర్

కాలనీల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మునిస్పాల్టీ పరిధిలోని 20వ వార్డులో గల సాయి భగవాన్ కాలనీలో వినాయక చవితి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆయన చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోయిని బాలమణి బాలారాజు, కొల్లూరు మల్లేష్, అనిరుద్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు యునుస్, బీఆర్ఎస నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే తల్లీ బిడ్డ సురక్షితం

నవతెలంగాణ రాయపోల్

గర్భిణీ, బాలింత మహిళలందరూ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని.. తద్వారా తల్లీ బిడ్డ ఇద్దరు సురక్షితంగా ఉంటారని ఏఎంసీ చైర్‌పర్సన్ ఇప్ప లక్ష్మి అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్‌పల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీ, బాలింత మహిళలు అందరూ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా జన్మించాలంటే తల్లి తప్పనిసరిగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భిణీలు ఎల్లప్పుడూ వైద్యుల సూచనల మేరకు ఆరోగ్య ఆహార నియమాలను పాటించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నదన్నారు. ముఖ్యంగా గర్భిణీ మహిళలు ఈ సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడులకు గురి కావద్దని, ఆరోగ్యానికి హాని కలిగించే ఏ పని చేయకూడదన్నారు. ఎల్లప్పుడూ ఆనందంగా ఉన్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. ప్రతి మహిళకు జీవితంలో అమ్మ అని పిలిపించుకోవాలని ఎంతో కుతూహలంగా ఉంటుందని అమ్మతనం అనేది ఎంతో అద్భుతమైనదన్నారు. కాబట్టి గర్భిణీలు అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటూ పండంట బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల రాజిరెడ్డి, అంగన్వాడి టీచరు సునీత, ఆయ హసీన, గర్భిణీ బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నక్కా నాగరాజు గౌడ్



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాదులోని హరిత టూరిజం హోటల్లో శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కార్యవర్గ సమావేశంలో నక్క నాగరాజు గౌడ్‌ను తిరిగి సంగారెడ్డి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా నియమిస్తున్నట్టు రాష్ట్ర తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. ఈ నియా మకం పట్ల స్థానిక జిల్లా గౌడ బంధువులు, శ్రేయోభిలాషులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా నక్క నాగరాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో తిరిగి గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్‌కి రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కొండాపూర్

కొండాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో అత్యవసర మరమ్మత్తుల కారణంగా నేటి(శనివారం) ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 4:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ సిద్ది రాజ్, ఏడీఈ వీరారెడ్డి తెలిపారు. మండలంలోని గంగారం, మారేపల్లి, సైదాపూర్, కొండాపూర్, మాందాపూర్, శివన్న గూడెం, తేర్పోల్, హరిదాస్పూర్ గ్రామాల్లో అంతరాయం ఉంటుందని.. ప్రజలు సహకరించాలన్నారు.

# సమన్వయంతో విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్
- వచ్చే ఎన్నికల నేపథ్యంలో సెక్టార్, రూట్ అధికారులకు ఒకరోజు శిక్షణ




నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ సూచించారు. వచ్చే ఎన్నికల సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని సెక్టార్ అధికారులకు, రూట్ అధికారులకు శుక్రవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ నుంచి జారీ చేసిన మ్యానువల్ బుక్స్ అందులో ఉన్న సూచనలు, సలహాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శాసనసభ నియోజకవర్గాల వారీగా సెక్టర్ అధికారులు, రూట్ అధికారులు వేర్వేరుగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెండు రోజుల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ బూత్‌లను, సందర్శించి సమాచారాన్ని సేకరించాలన్నారు. పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. విధినిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించొద్దన్నారు. నోటిఫికేషన్ రాగానే ఎలక్షన్ కమిషన్ కింద విధులు నిర్వహిస్తున్నామని ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. ఎలక్షన్ మ్యానువల్ బుక్‌లో ఉన్న సమాచారాన్ని ఒకటికి రెండుసార్లు చదువుకోవాలన్నారు. వర్ణలేబులిటీ మ్యాపింగ్ తయారు చేసుకోవాలని సంబంధిత గ్రామాలను, పోలింగ్ కేంద్రాలను, ఓటర్స్ నులిస్టు తయారు చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పోలీస్ అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. సెక్టర్ అధికారులతో సపరేటుగా సమావేశం నిర్వహించి ఎలక్షన్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. జిల్లాలో ప్రశాంతమైన ఎన్నికల నిర్వహించడానికి ప్రతీఒక్క అధికారి సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

అనంతరం పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ.. సెక్టర్ అధికారులు రూట్ అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. ఫీల్డ్ లెవల్‌లో అధికారులు సమన్వ యంతో విధులు నిర్వహించాలన్నారు. నియోజకవర్గాల వారీగా గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను, పోలింగ్ బూత్‌లను సందర్శించినప్పుడు సపరేటుగా ఒక డైరీ మెయింటెన్ చేసుకొని అందులో సమాచారాన్ని రాసుకోవాలని సూచించారు. ప్రతీ అంశాన్ని డాక్యుమెంట్ తయారు చేసుకోవాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే వారిపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వర్ణ లేబిలిటీ గ్రామాలను, ఇండ్లను, ఓటర్లను యొక్క సమాచారాన్ని సేకరించాలన్నారు. ప్రతి అధికారులు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. రౌడీ, కేడీ, డిసి, సస్పెక్ట్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వర్ణలేబిలిటీ మ్యాపింగ్‌లో ఉన్న ఓటర్స్‌ను, గ్రామాలను గుర్తించి ఓటు హక్కు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రొసీజర్ ప్రకారం బైండోవర్ చేయాలని సూచించారు. 2023 ఎలక్షన్స్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ప్రతి గ్రామాలలో వాట్సాప్ గ్రూప్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు, సిద్దిపేట ఆర్డీఓ రమేష్ బాబు, హుస్నాబాద్ ఆర్డీఓ బెన్ షాలోమ్, గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్, ఏసీపీలు నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారులు సురేందర్ రెడ్డి, రమేష్,సతీష్, చంద్రశేఖర్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది రూట్ అధికారులు సెక్టార్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అభివృద్ధి పనులు భేష్

నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులు, అభివృద్ధి భేష్‌గా ఉన్నాయని జార్ఖండ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ల బృందం కితాబిచ్చింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్‌లో శుక్రవారం బృందం శుక్రవారం పర్యటించింది. ఈ సందర్భంగా ఆ బృందానికి మర్కుక్ ఎంపీడీవో శుక్రవారం స్వాగతం పలికారు. ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్ల అమలు, తదితర అంశాలను ఆ బృంద సభ్యులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మర్కుక్‌లోని పల్లె ప్రకృతి వనం, శ్మశానవాటికలను పరిశీలించారు. మర్కుక్ మండల కేంద్రంలోని రైతు వేదిక, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పథకాలు, పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వటం జరుగుతుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, రైతుబీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టారని బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి కౌసల్య దేవి, ఉపాది హామీ ఈసీ రాజు, ఏఈవోలు రజినీకాంత్,విష్ణు,నాయకులు తదితరులున్నారు.

## గౌడ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలి

- కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేసిన గౌడ సంఘం నాయకులు



నవతెలంగాణ-మెదక్

మెదక్‌లో గౌడ సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గౌడ సంఘం మెదక్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు మెదక్ మున్సిపల్ వైస్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్ లింగం గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి గజిని, గ్రంథాలయ చైర్మన్ చంద్రగౌడ్ శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని నియోజకవర్గాలైన మెదక్, నర్సాపూర్, మనోహరాబాద్, తూప్రాన్, చేగుంట, నార్సింగి మండలాలతో కలిపి సుమారు 1,50 వేల జనాభా ఉన్నందున.. గౌడ జాతి కోసం మెదక్‌లో 2 ఎకరాల భూమి, రూ.2 కోట్ల భవనాన్ని మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని కోరారు. కాగా ఎమ్మెల్యే స్పందిస్తూ.. రూ.కోటి, అలాగే ఎకరం విస్తీర్ణంలో భవనాన్ని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అలాగే కలెక్టర్ స్పందిస్తూ.. సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి తక్షణమే నివేదిక అందజేయాలని సూచించారు. జిల్లాస్థాయి నాయకులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, చంద్రం కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్, శేఖర్ గౌడ్, కృష్ణ గౌడ్, శ్రవణ్ గౌడ్, మహేష్ గౌడ్, రామకృష్ణ గౌడ్, శివకుమార్ గౌడ్ తదితరులున్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



నవతెలంగాణ-సిద్దిపేట

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ అన్నారు. సిద్దిపేట (అర్బన్) మండల ఎస్‌జిఎఫ్ టోర్నమెంట్‌లో భాగంగా స్థానిక డిగ్రీకాలేజీ మైదానంలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను శుక్రవారం నిర్వహించా రు. ఈ సందర్భంగా క్రీడాజ్యోతిని వెలిగించి, క్రీడా పతాకా న్ని రోజా శర్మ ఎగరవేశారు. రాష్ట్ర ప్రభుత్వం చదువుతో పాటు, క్రీడలకు కూడా ప్రాముఖ్యతను ఇస్తున్నదని ఆమె అన్నారు. కాగా సుమారు 450 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అండర్ 17 వాలీబాల్ విభాగంలో సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో, మెరీడియన్ పాఠశాల ద్వితీయ స్థానంలో, అండర్ 14 విభాగంలో మెరీడియన్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో, ద్వితీయ స్థానంలో సిద్దిపేట నూతన ఉన్నత పాఠశాల నిలిచింది. ఖోఖో అండర్ 14 విభాగంలో సిద్దిపేట ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రథమ స్థానంలో, తడకపల్లి ఆవాస పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లం ఎల్లం, డివైఎస్ఓ నాగేందర్, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ రామేశ్వర్ రెడ్డి, మండల విద్యాధికారి యాదవరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ సుజాత, కాటం శ్రీనివాస్, ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సువర్ణలత, లతీఫ్, రాజమోహన్, గంగాభవాని, రజిత, మన్ మోహన్, కనకయ్యా, ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఏవీఎన్ఎల్ స్పోర్ట్స్ ప్రారంభం

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- క్రీడల్లో ప్రతిభను ప్రదర్శించాలి : సీఎండీ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉద్యోగులకు విధులతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఏవీఎన్ఎల్ సీఎండీ సంజయ్ ద్వివేది అన్నారు. శుక్రవారం కంది మండలంలోని ఎద్దుమైలారంలో ఈనెల 15 నుంచి 17 వరకు నిర్వహించనున్న ఏవీఎన్ఎల్ స్పోర్ట్స్ చైర్మెన్స్ కప్ 2023 క్రీడల్లో భాగంగా సంజయ్ ద్వివేది, రష్మి ద్వివేది చేతుల మీదుగా జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం క్రీడోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీల్లో తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఆయుధ కర్మాగారాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. హాకీ, బ్యాడ్మింటన్, వాలీబాల్ క్రీడలలో ఏవీఎన్ఎల్‌తో పాటు ఇతర సంస్థలైన హెచ్‌వీఎఫ్, ఎవీఎడీఐ, ఈఎఫ్ఎ, ఎవీడీఐ, ఎంటీపీఎఫ్, అంబీర్ నాథ్, వీఎఫ్‌జే జబల్‌పూర్‌కు చెందిన వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడల ద్వారా క్రీడాకారుల్ని నూత నోత్తేజాన్ని నింపడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించేందుకు దోహదపడాతాయని సీఎండీ సంజ య్‌ద్వివేది, ఛీఫ్ జనరల్ మేనేజర్ సుధాకర్ అన్నారు. క్రీడల నిర్వహణ ద్వారా రక్షణ రంగ ఉత్పత్తుల సంస్థలకు వాటి అనుబంధ సంస్థలకు సంస్థాగత బంధాన్ని మరింత పటి ష్టం చేసేందుకు దోహదపడతాయన్నారు. ఈ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమం సందర్భంగా కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. నృత్య ప్రదర్శనలు అలరించాయి. యూనిట్ స్పోర్ట్స్ కమిటీ వైస్‌చైర్మన్ ప్రవీణ్‌కుమార్, హేమలత పాల్గొన్నారు.



## టెట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఏసీపీ





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్) ఎగ్జామ్స్ సెంటర్లను గజ్వేల్ ఏసీపీ ఎం.రమేష్ సందర్శించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని అన్ని ఎగ్జామ్ సెంటర్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. గజ్వేల్ పట్టణం పరిసర ప్రాంతాల్లో ఉన్న పరీక్షా కేంద్రాలు బాయ్స్ ఎడ్యుకేషనల్ హబ్, గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్, పాలిటెక్నిక్ కాలేజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రజ్ఞాపూర్ తదితర పరీక్ష కేంద్రాలను సందర్శించారు. బందోబస్తు నిర్వహించే సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువమంది కానీ గుమిగూడి ఉండవద్దన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాసేందుకు అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ పరీక్షలో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం కుట్రలు




నవతెలంగాణ - రామాయంపేట

శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షుడు ఈ మల్లేశం ఆరోపించారు. శుక్రవారం రామాయంపేటలో అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. సమ్మెకు మద్దతుగా ఏ మల్లేశం, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమణి, ఆటో యూనియన్ నాయకులు నర్సింహులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏ మల్లేశం మాట్లాడుతూ సిడిపిఓ రాజకీయ నాయకురాలిగా వ్యవహరిస్తూ అంగన్వాడీ ఉద్యోగులను నోటితో చెప్పలేని పరుష పదజాలంతో దూషించడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ విషయాన్ని ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. అంగన్వాడీలు సమ్మెలో ఉండగా ఇతరులచే సెంటర్లు బలవంతంగా తెరిపించి విధులను చేస్తున్నారని, అది సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌ను ఆదర్శ మండలంగా తీర్చిదించుకుందాం




నవతెలంగాణ-అమీన్‌పూర్

నూతనంగా ఏర్పడిన అమీన్పూర్ మండలాన్ని పటాన్చెరువు సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుని.. ఆదర్శ మండంగా తీర్చుది ద్దుకుందామని జెడ్పీటీసీల ఫోరమ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంగుల సుధాకర్‌రెడ్డి అన్నారు. అమీన్పూర్ మండల సర్వసభ్య సమావేశాన్ని వైస్ ఎంపీపీ దండు సునీత సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులతో పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక రకాల సంక్షేమ పథకాలతో అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నదన్నారు. అమీన్పూర్ మండలాన్ని పటాన్‌చెరు గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మల్లేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించండి

- గజ్వేల్ గౌరవాన్ని పెంచండి
- ప్రతిపక్ష పార్టీలకు మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ పిలుపు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని, అభివృద్ధికి కలిసి రావాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ పిలుపుని చ్చారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్లో పాలకవర్గ సమావేశాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గం నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానన్న సీఎం కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులందరూ కలిసి ఏకగ్రీవ తీర్మానం చేశారన్నారు. గత రెండు దఫాలుగా గజ్వేల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించి అన్ని రంగాల్లో గజ్వేల్ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకుపోయిన చరిత్ర కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. దీనికి కృతజ్ఞతగా గజ్వేల్ ప్రజానీకం అందరూ కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 2014 కంటే ముందు ఇక్కడ వేల ఏకరాల్లో సాగు ఉండగా.. గజ్వేల్ ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాక లక్షల ఏకరాలకు పెరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ 2014 కంటే గజ్వేల్ ఎలా ఉన్నది.. ఇప్పుడు ఎలా ఉన్నది అనే విషయాన్ని గమనించాలన్నారు. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగంలో ఐదు విప్లవాలు కండ్ల ముందు ఆవిష్కృతం అవుతున్నాయన్నారు. అందులో హరిత విప్లవం, నీలి విప్లవ, గులాబీ విప్లవం, శ్వేత విప్లవం, ఎల్లో విప్లవం అని అన్నారు. అన్ని రంగాల వారికి చేయూతనందిస్తూ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రజల చేతుల్లో సంపద సృష్టించబడిందన్నారు. ఒకవైపు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి కరువు నేలను పచ్చని పసిడి పంటల నేలగా మార్చిన నాయకుడు సీఎం కేసీఆర్ అని గుర్తు చేశారు. పంట పెట్టుబడి మొదలు.. పంటకు పుష్కలంగా నీరందించేదాకా అన్నదాతలకు అన్ని వేళలా అండగా నిలిచారన్నారు. దీంతో నేడు ధాన్యపు రాశులతో పల్లెలన్నీ పచ్చని తోరణాలుగా దర్శనం ఇస్తున్నాయన్నారు. ఇంత చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ప్రజలందరూ అండదండగా ఉంటూ రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీని అందివ్వాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు విజ్ఞతతో ఆలోచించి సహకరిం చాలని లేని యెడల వారందరికీ డిపాజిట్ల కోసం మాత్రమే పాకులాడే పరిస్థితి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ వైస్ చైర్మెన్ ఉపేందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మెన్ జె.వెంకటేష్ గౌడ్, మార్కెట్ సెక్రెటరీ జాన్వెస్లీ, సూపర్వైజర్ మహిపాల్, నాగం రాజు, డైరెక్టర్లు, భాస్కర్‌రెడ్డి, మాసపక యాదగిరి, రూబెన్, బాలకిషన్, అత్తెల్లి రవి, కె నర్సింహులు, బాబు యాదవ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల ఫోరం ప్రాముఖ్యతను విస్తృతం చేస్తాం



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

తెలంగాణ వినియోగదారుల ఫోరం ప్రాముఖ్యతను జిల్లాలోని అన్ని విభాగాలోని ప్రజలకు విస్తృతం చేసి.. అందరికీ అవగాహన కల్పిస్తామని తెలంగాణ వినియోదారుల ఫోరం జిల్లా కార్యదర్శి అస్క రాజు అన్నారు. తెలం గాణ వినియోగదారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా నియామకమైన సందర్భంగా శుక్రవారం దుబ్బాకలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వినియోగదారుల ఫోరంలో తన మీద నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా అవకాశం ఇవ్వడం.. మరింత బాధ్యత పెంచిందన్నారు. సేవా లోపం వల్ల నష్టపోయిన వారు వినియోగదారుల ఫోరంను ఆశ్రయించాలని సూచించారు. వినియోగదారులు ప్రతీ వస్తువుకు బిల్లు తప్పక తీసుకోవాలన్నారు. కాగా తనను జిల్లా కార్యదర్శిగా నియమించిన తెలంగాణ వినియోగదారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అభూ రాథోడ్, జాతీయ కన్వీనర్ చింపుల్ రాథోడ్, జిల్లా అధ్యక్షుడు కుంబాల రవీందర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దుబ్బాక మండలం హబ్షీపూర్ గ్రామానికి చెందిన అస్క రాజుకు వినియోగదారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా పదవి రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## వైభవంగా పల్లకి సేవా

- జన సంద్రోహంగ మల్లన్న గుట్ట

**నవతెలంగాణ-ఝరాసంగం**



శ్రావణమాసం ముగింపు సందర్భంగా శుక్రవారం ఝరాసంగం మండలంలోని సంఘం(కె), కుప్పనగర్, చిల్లేపల్లి గ్రామాల ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సంగం (కే) గ్రామం నుండి మల్లయ్య గిరి మహారాజ్‌కు పల్లకి సేవా ఘనంగా చేపట్టారు. పల్లకి సేవతోపాటు బోనాలతో మహిళలు సుమారు 8 కిలోమీటర్లు నడిచి.. మల్లన్న గుట్టలో వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి బోనాల నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, భజన కోలాటాల మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమం కొనసాగింది. తెలుగు రాష్ట్రాలు నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. పల్లకి సేవలో గిరిజనుల కోలాటాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఆశ్రమంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గొల్ల కురుమల ఆర్థిక అభ్యున్నతికి కృషి

**నవతెలంగాణ-పటాన్‌చెరు**



రాష్ట్రంలోని గొల్ల కురుమల ఆర్థిక అభ్యున్నతి కోసమే గొర్రెల పంపిణీ పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్కుల్ గ్రామంలో 11 మంది లబ్దిదారులకు మంజూరైన గొర్రెల యూనిట్లను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడు తూ.. 75శాతం సబ్సిడీతో రెండు లక్షల రూపాయల విలువైన గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తూ గొల్ల కురుమల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అర్హులైన గొల్ల కురుములు అందరికీ యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ మాధవి నరేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, గొల్ల కురుమ సోదరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**నవతెలంగాణ-సంగారెడ్డి**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5 నుంచి 9 తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి.. మెదక్, సంగారెడ్డి జిల్లాల ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మెదక్ వెస్ట్ రీజియన్ ప్రాంతీయ సమన్వయ అధికారి భీమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 23వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇస్నాపూర్‌లో దరఖాస్తు చేసుకోవాల న్నారు. ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారు సైతం అదే విధంగా పరీక్ష రాసిన వారు సైతం మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదే రోజు (23/9/23) దరఖాస్తుల స్వీకరణ, ఎంపిక ఉంటుందన్నారు. ఆయా పాఠశాలలోని ఖాళీలను బట్టి మధ్యాహ్నం నుంచి ఐదు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు పాఠశాల కూడా కేటాయించబడుతుంద న్నారు. గురుకుల సంస్థ నిర్ణయించిన నిబంధనల ప్రకారం ఎంపిక జరుగుతుంన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో వాక్‌ఇన్ అడ్మిషన్

**నవతెలంగాణ-పటాన్‌చెరు**

ప్రభుత్వ ఐటీఐలో వాక్ఇన్ అడ్మిషన్ కోసం 2023-24/25 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ జారీ చేసినట్టు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 నుంచి 20 ఉదయం 11 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఆసక్తిగల వారు పదో తరగతి మెమో, కుల ధ్రువీకరణ, స్థానికత, బదిలీ సర్టిఫికెట్, ఆధార్, ఫోటోతో సహా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈనెల 20 నుంచి 23 ఉద యం పదకొండు గంటల వరకు ఐటిఐలో రిపోర్ట్ చేసిన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా వాక్ఇన్ అడ్మిషన్ ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.



## ఘనంగా జాతీయ ఇంజినీర్స్ డే..

**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**

ప్రఖ్యాత ఇంజినీర్, భారతరత్న మోక్షంగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని జాతీయ ఇంజినర్స్ డేను పంచాయతీ రాజ్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంవీ దుర్గ ప్రసాద్ డీఈఈ మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. రోడ్లు భవనాలు, బ్రిడ్జీలు, ప్రాజెక్టులు, ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్టుల్లో ఇంజినీర్ల పాత్ర గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు రాకేష్, కుమార్, సిబ్బంది నరసింహులు, సాయ గౌడ్, ప్రవీణ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు



## కేసీఆర్ కాలనీకి రోడ్డు వేయడంలో నిర్లక్ష్యం

**నవతెలంగాణ-గుమ్మడిదల**

మండలంలోని అన్నారం పంచాయతీ పరిధిలో గల కేసీఆర్ కాలనీ మట్టి రోడ్డుపై మెటల్‌రోడ్డు వేసి దాదాపు కొన్నేండ్లు.. తర్వాత దానిపై సీసీరోడ్డు నిర్మాణానికి చిప్స్ వేసి సుమారు ఏడాది గడుస్తున్నా రోడ్డును మాత్రం వేయలేదు. రేపుమాపు అంటూ కాలయాపన చేస్తున్నారే తప్పా.. రోడ్డు మాత్రం వేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సీఎం కేసీఆర్ సారు పేరు ఉన్న కాలనీ ఈ దుస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.



## కళాశాలకు వెళ్లే రోడ్డు బాగు చేయాలని నిరసన

**నవతెలంగాణ-కొండాపూర్**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఆఫీస్ ఎదుట శుక్రవారం నిరసన చేపట్టి.. వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు అధ్వానంగా తయారైంద న్నారు. చిన్నపాటి వర్షం పడినా.. అడుగు తీసి అడుగు పెట్టలేని దుస్థితి నెలకొన్నదని విద్యార్థులు వాపోతున్నారు. మొత్తం బురదమయంగా ఉండడంతో.. పలుమార్లు విద్యార్థులు జారిపడ్డారన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సభ్యులు అర్జున్ మండల కమిటీ సభ్యులు శేఖర్, వెంకట్ తదితరులున్నారు.

## మండప నిర్వాహకులు వివరాలు నమోదు చేయాలి



**నవతెలంగాణ-గుమ్మడిదల**

గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను తప్పకుండా నమోదు చేసుకుని.. పోలీసు డిపార్ట్మెంట్‌కు సహక రించాలని గుమ్మడిదల ఎస్సై లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలో అన్ని గ్రామల్లోని వినాయక మండ ప నిర్వాహకులు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో వివరాలను నమో దు చేయించుకోవాన్నారు. http://policeportal.tspolice.gov.in/ index.htm లింక్ ద్వారా అప్లికేషన్ నమోదు చేయవచ్చు అన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులు వుగా ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్‌కు ఎటువంటి రుసుం అవసరం లేద న్నారు. సామాజిక మాధ్య మాల్లో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూ డదన్నారు. ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. గణేష్ నిమజ్జన ఉత్సవా లనుఆనందోత్సవాల మధ్య శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

## ఒంటి కాలుపై నిలబడి, కండ్లకు గంతలు కట్టుకుని, బిక్షాటన చేస్తూ..

# అంగన్వాడీల నిరసనలు..

సమస్యల పరిష్కారానికి అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శుక్రవారానికి ఐదోరోజుకు చేరింది. సమ్మెలో భాగంగా శుక్రవారం బిక్షాటన చేస్తూ.. ఒంటి కాలుపై నిలబడి.. కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించేవరకు సమ్మెను విరమించబోయేది లేదని వారు స్పష్టం చేస్తున్నారు.

















**నవతెలంగాణ-జోగిపేట**

జోగిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం కండ్లకు గంతలు కట్టుకుని అంగన్వాడీలు నిరసన చేపట్టారు. ఈ నిరసనలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్య దర్శి జి.సాయిలు పాల్గొని మాట్లాడుతూ.. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, రిటర్మెంట్ బెనిఫిట్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అందోల్ డివి జన్ కార్యదర్శి డి.విద్యాసాగర్, యూనియన్ నాయకులు మంగవ్మ, ఇందిరా, శెకమ్మా, అరుణ, జయమ్మ, బాలమణి, ఈశ్వర మ్మ, సాయమ్మ, స్వరూప, లలితమ్మ, స్వప్న, యశోద, హిమ బిందు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి :** సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి వేర్వేరుగా పాల్గొని మాట్లాడారు. గత 5రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 75వేల మంది అంగన్వాడి టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తున్నదన్నారు. బంగారు తెలంగాణ కాదు.. బతుకు తెలంగాణ కావాలన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ల జీతాలు పెంచుకుంటున్నారు కానీ.. ప్రజలకు సేవలు అందించే అంగన్వాడి ఉద్యోగులకు మాత్రం జీతాలు పెంచడం లేదన్నారు. అంగన్వాడీలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలన్నారు. వారికి కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే గుణపాఠం తప్పదని వెంటనే అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్. రమేష్, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు రజిత, విజయ, సుజాత, సంతోష, భూదేవి, పద్మ, సంగీత, మల్లమ్మ పాల్గొన్నారు.

**అమీన్‌పూర్ :** మండల కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జి. సునీత శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు నిత్యం వారి ఆరోగ్య సమస్యల పట్ల సరైన ఆహారాన్ని అందించడంలో అంగన్వాడీలు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అనేక ఏండ్లుగా సేవలందిస్తున్నా.. వారికి కనీస వేతనం లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. వారి యూనియన్ తో చర్చలు జరిపి పరిష్కారం చేయాలని కోరారు. లేని యెడల మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్య రాలు నాయిని లలిత, మండలాధ్యక్షురాలు మల్లేశ్వరి పాల్గొన్నారు.

**ఝరాసంగం :** మండల కేంద్రంలోని తహసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర కార్యాలయాల్లో అంగన్వాడీలు బిక్షాటన చేపట్టారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, రిటైర్మెంట్ 60 ఏండ్లకు తగ్గించాలనే పలు రకాల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. కాగా వారి సమ్మెకు సీఐటీయూ మండల కార్యదర్శి కే.చంద్రన్న మద్దతు తెలిపారు.

**నారాయణఖేడ్‌రూరల్ :** అంగన్వాడీ టీచర్లకు వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు బాపు మలిశెట్టి శుక్రవారం మద్దతు ప్రకటించారు. వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంజీవ్, నాయకులు మానెన్న, ఆశీర్వాదం, శిరమణి, ఆశా వర్కర్లు కూడా మద్దతు తెలిపారు.

**న్యాల్‌కల్ :** సమ్మెలో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు బిక్షాటన చేపట్టారు. ప్రభుత్వం స్పందించి.. సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె ఆగదని వారు స్పష్టం చేస్తున్నారు.

**సదాశివపేట :** స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఒంటి కాలుపై నిలబడి అంగన్వాడీలు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి, కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని పక్కా భవనాలు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, అంగన్వాడీ యూనియన్ నాయకులు లక్ష్మి ఇందిరా, విజయలక్ష్మి, మహేశ్వరి, ప్రియాంక, సంగీత పాల్గొన్నారు.

## తాళాలు పగులగొట్టిన వారిపై కేసులు నమోదు చేయాలి

**నవతెలంగాణ-అమీన్‌పూర్**




అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెలో ఉండగా.. సెంటర్ తాళాలు పగలగొట్టిన వారిపై కేసులు నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ తో కలిసి అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సమ్మెలో ఉన్న అంగన్వాడీ టీచర్లు హెల్పర్లను యూనియన్ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి.. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయకుండా బెదిరింపుల గురి చేయడం సరికాదన్నారు. సెంటర్ల తాళాలు పగలకొట్టడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి వీడి.. అంగన్వాడీల సమస్యలు పరిష్కంచాలన్నారు.

## ప్రజా సేవకుడికి మొండి చేయి..

- పటాన్‌చెరు బీఆర్ఎస్ టికెట్ నీలం మధుకే కేటాయించాలి
- జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గ్యారాల శ్రీను
- చిట్కుల్ నుంచి గణేష్ గడ్డ వరకు పాదయాత్ర

**నవతెలంగాణ-పటాన్‌చెరు**



నిరంతర ప్రజా సేవకుడు నీలం ముదిరాజును కేసీఆర్ విస్మరించడం దారుణమని జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గ్యారాల శ్రీను ఆరోపించారు. పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్‌కే కేటాయించాలని కోరుతూ గ్యారాల శ్రీను ఆధ్వర్యంలో శుక్రవారం మండ లంలోని చిట్కుల్ ముదిరాజ్ సంఘానికి చెందిన 30 మంది చిట్కుల్ నుంచి గణేష్ గడ్డ వరకు పాదయాత్ర నిర్వహి ంచారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ పై పునరాలోచి ంచాలని డిమాండ్ చేశారు. చాలా ఏండ్లుగా నిరంతరం ప్రజలలో ఉంటూ స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. బీఆర్ఎస్‌కు విధేయుడుగా ఉన్న నీలం మధు ముదిరాజ్‌కే పటాన్ చెరు టికెట్ కేటాయిం చాలని కోరారు. 65 లక్షల జనాభా గల ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక్క టికెట్ కేటాయించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకొని నీలం మధు ముదిరాజ్ కు టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి, నర్సింలు, వెంకటేశ్,సంజీవ్, శ్రీను,స్వామి, శ్రీను, జంగయ్య, నరేష్, రాము, రాజు, విష్ణు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 'ధరణి' సమస్యలు నేటికీ పరిష్కారం కావట్లేదు




**నవతెలంగాణ-కొండాపూర్**

తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'ధరణి'లో నెలకొన్న సమస్యలు నేటికీ పరిష్కారం కావడం లేదని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి అన్నారు. ఆ సంఘం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు కొండాపూర్ మండల రైతు వేదికలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జంగారెడ్డి హాజరై మాట్లాడుతూ.. ధరణి వల్ల కొండాపూర్, మల్కాపూర్, కుదుబ్బాయిపేట, మల్లేపల్లి గ్రామాలలో అనేక భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మాందాపూర్‌లో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా రైతులు పట్టాలు అందుకుని.. కబ్జాలో ఉనారని. అయితే ధరణి రాగానే వారి పేర్లను తొలగించారన్నారు. దీంతో పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా నేటికీ ఆ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. వెంటనే మాందాపూర్, మల్లేపల్లి కుతుబ్ సాయిపేట, మునిదేవునిపల్లి రైతులకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. వారికి రైతుబంధు, రైతుబీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. లేనియెడల రైతులను సమీకరించి రైతుసంఘం ఆధ్వర్యంలో భూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, కార్యదర్శి నరసింహా రెడ్డి, జిల్లా నాయకులు యాదవరెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, అశోక్, మొగులయ్య, శ్రీనివాస్, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**నవతెలంగాణ-పటాన్‌చెరు**

నవ్యాంధ్ర నిర్మాత, సాఫ్ట్వేర్ కంపెనీలను హైదరాబాద్‌కు పరిచయం చేసి సైబరాబాద్ అనే ఓక కొత్త నగరాన్ని ఏర్పాటు చేయడానికి ఎనలేని కృషి చేసిన చంద్రబాబు నాయుడు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్టు పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇస్నాపూర్‌లో గల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరి కాదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్ర రాష్ట్రం అంటే ఆటవిక ప్రాంతంగా.. అభివృద్ధికి నోచుకోని రాష్ట్రంగా.. కేవలం కక్ష సాధింపు చర్యగా కొనసాగుతుందని అనటానికి చంద్రబాబు అరెస్టే నిదర్శనమన్నారు.



## రోడ్డుకు మరమ్మతు చేయించిన వైద్యశాల నిర్వాహకులు

**నవతెలంగాణ-జహీరాబాద్**

జహీరాబాద్ పట్టణంలోని సబ్ స్టేషన్ ముందు గల రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో.. ప్రజల సౌకర్యార్థం గుంతలను పూడ్చినట్టు ప్రగతి నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ శివబాబు తెలి పారు. బ్రిడ్జి పక్కనే ఉన్న సిమెంట్ ఏజెన్సీ నిర్వాహకులు పెద్దపెద్ద లారీలలో సిమెంటును తీసుకువచ్చి రోడ్డుకు అడ్డంగా పెట్టి డంపు చేయడంతో రోడ్డు మొత్తం పాడైపోతుందన్నారు.

## శ్రీ వైకుంటపురంలో చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు





ఫాతేఖాన్ దర్గాలోనూ ప్రత్యేక పూజలు..

**నవతెలంగాణ-సంగారెడ్డి**

సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంఠపురం శ్రీ మహాలక్ష్మీ గోదా సమేత శ్రీ విరాట్ వేంకటేశ్వర స్వామివారిని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ శుక్రవారం దర్శించుకుని.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ కందాడై వరదాచార్యులు ఆలయంలోని వివిధ దేవతా మూర్తులను దర్శింపజేశారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి.. వేదాశీర్వచనములను చేసి ప్రసాదాలను అందజేశారు. గతంలో ఆలయ అభివృద్ధికై కేటాయిస్తామని హామీ ఇచ్చిన నిధులను త్వరలోనే అందజేస్తానని చింతా ప్రభాకర్ తెలిపా రు. ఆయన వెంట సీడీసీ చైర్మెన్ బుచ్చిరెడ్డి, సీడీసీ మాజీ చైర్మెన్ శంకరి విజయేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చక్రపాణి, రాంరెడ్డి, నక్కనాగరాజుగౌడ్, వెంకటేశ్వర్లు, నర్సింలు, జలేందర్, విష్ణువర్ధన్, శ్రీరాం వెంకట్ తదితరులున్నారు.

సీఎం కేసీఆర్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకర్‌ను ప్రకటించిన నేపథ్యంలో.. ఫాతేఖాన్ దర్గాలో చింతా ప్రభాకర్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఫాతేఖాన్ దర్గా సాంప్రదాయంతో స్వాగతం పలికారు. అనంతరం పూజా సామాగ్రి, గంధం కలశంతో ఆయన ప్రదక్షణలు నిర్వహించారు. తదనంతరం దర్గాపై ప్రత్యేక ఛాదర్‌లను, పూలమాలలను సమర్పించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఫాతేఖాన్ దర్గా హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నదని, దర్గా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో దర్గా అభివృద్ధి చేసుకున్నామన్నారు. దర్గా వద్ద ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ సాబీర్, అంజద్, అజీమ్, అశ్విన్, విజేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న రూ.5.80 లక్షలు రికవరీ

- బాధితుడికి అప్పగింత

**నవతెలంగాణ-జహీరాబాద్**




బ్యాంకు నుంచి డ్రా చేసిన రూ.5.80లక్షలను ఓ వ్యక్తి పోగొట్టుకోగా.. పోలీసులు రికవరీ చేసి.. బాధితుడికి తిరిగి అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే..

జహీరాబాద్ పట్టణంలోని మూసానగర్‌కు చెందిన మాజీ ప్రభుత్వ ఉద్యోగి గులాం మహమ్మద్ ఈనెల 13న పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు నుంచి రూ.5.80లక్షలను డ్రా చేసి.. ఇంటికి తీసుకెళ్తుండగా పోగొట్టుకున్నాడు. అదే రాత్రి 9 గంటల సమయంలో జహీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు నమోదు చేసుకున్న ఎస్ఐ శ్రీకాంత్.. ప్రత్యేక టీమ్‌లను ఏర్పా టు చేసి సీసీ కెమెరాలను పరిశీలించారు. అయితే చిన్న హైదరాబాద్ గ్రామానికి చెందిన నిసార్ అనే మేస్త్రికి ఆ డబ్బులు దొరికినట్టుగా గమనించి.. అతడి ఇంటికి వెళ్లి విచారించారు. కాగా తాను రోడ్డుపై వస్తుండగా ఆ డబ్బుల సంచి దొరికిందని.. ఆ సంచిని ఇద్దామని తరువాతి రెండ్రో జులు అదే రోడ్డుపై ఎదురు చూసినా, ఏ ఒక్కరూ అడగకపో వడంతో తిరిగి ఇంటికి తీసుకొచ్చానని నిసార్ తెలిపాడు. అనంతరం సంచిని పోలీసులకు అప్పగించాడు. దీంతో ఆ డబ్బులను గులాం మొహమ్మద్‌కు పోలీసులు తిరిగి అప్పగించారు. కేసు చేధనలో చాకచక్యంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, కానిస్టేబుల్ అసలంలను సీఐ రాజు, ఎస్సై శ్రీకాంత్‌లు అభినందించి నగదు రివార్డును అందించారు. డబ్బులను పొందిన గులా మొహమ్మద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 'సాయుధ పోరాట' ముగింపు సభను జయప్రదం చేయాలి




**నవతెలంగాణ- సదాశివపేట**

సదాశివపేట సీపీఐ కార్యాలయం ఎదుట నేడు(శనివారం) జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో వామపక్షవాదులు, రైతులు, కూలీలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ పట్టణ కార్యదర్శి పి.వినోద పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వి.ప్రకాష్ రావు విచ్చేస్తున్నారన్నారు. నాటి నైజాం పాలనలో దేశ్‌ముఖ్‌ల పెత్తందారిపై, వెట్టి చాకిరికి నిరసనగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన బద్దం ఎల్లారెడ్డి, మగ్దూద్దీన్, కిషన్, భీమ్ రెడ్డి, రామ్ రెడ్డిగారి పోరాటాలు చేశారన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అనే నినాదంతో ఎర్రజెండాలు పట్టుకొని నైజాం రజాకార్లకు వ్యతిరేకం ఉద్యమించారని.. ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణాలు వదిలారన్నారు. అలాగే కోరుట్ల కమలాదేవి, చాకలి ఐలమ్మ,షేక్ బందగి లాంటి యువకిశోరాలు ఆత్మ బలిదానం చేసుకున్నారన్నారు. వారి బలిదానం తర్వాత పోరాటం మరింత ఉధృతంగా కొనసాగిందని.. కమ్యూనిస్టు పోరాటాలకు నిలవలేక నైజాం తలవంచిందన్నారు. కాబట్టి తెలంగాణ సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులే అన్నారు. కాబట్టి ఇంతటి మహత్తర చరిత్ర కలిగిన సభను అందరూ జయప్రదం చేయాలని కోరారు.

## మనోహరాబాద్‌లో ఘనంగా హిందీ దివస్




నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ప్రతి విద్యార్థి హిందీ భాషపై పట్టు సాధించాలని హిందీ నేర్చుకోవడంతో దేశంలో ఎక్కడైనా తిరగవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి సూచించారు. 14న హిందీ దివాస్ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనోహరబాద్‌లో శుక్రవారం ఘనంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాద్యులు పి. వెంకట స్వామి గారు మాట్లాడుతూ హిందీ భాష యొక్క ప్రాముఖ్యత ను తెలియపరిచరు. అదేవిధంగా హిందీ ఉపాద్యాయురాలు సునీత మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర భాష ను నేర్చుకోవడం వలన దేశం లో ఎక్క డైన సులువుగా జీవి%శీ%చ పచ్చని సూచించారు. హిందీ అనేది జాతీయ భాషగా గుర్తింపు పొందిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను జరుపుకున్నారు. ఇందులో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనది

- ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్: సమాజంలో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువాలు మెమెంటోలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మార్గదర్శకులని వారు చెప్పిన మార్గంలో ప్రతి ఒక్కరు నడిచి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ జడ్పిటిసి విజయరామరాజు వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ మండల విద్యాధికారి బుచ్చా నాయక్ నోడల్ అధికారి విజయకుమార్ ఎంపిటిసి లు వీణసుభాష్ గౌడ్ దత్తు స్వప్న రాజేశ్వర్ రైతుబంధు అధ్యక్షులు సురేష్ గౌడ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామచంద్ర చారి మారుతి గోపి శంకర్ కుమార్ ఆనంద్ ప్రసన్న అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు. తదితరులు పాల్గొన్నారు.

## వంజరి కులస్తుల మెరిట్ విద్యార్థులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - నిజాంపేట

ఉమ్మడి మెదక్ జిల్లాలోని వంజరి మెరిట్ బీద విద్యార్థినీ విద్యార్థులకు వంజరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదుగని వెంకటేశం రూ. 10 వేల విలువ చేసే చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వంజరి సంఘం నుంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిరుపేద బీద కుటుంబానికి చెందిన విద్యార్థులు 80% పైన ఉత్తీర్ణులైన ఆర్థిక సాయం అందించడం జరిగిందని, అలాగే ఉమ్మడి మండలాల గ్రామాలకు సంబంధించి బుక్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో నిరుపేద బీద విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంజరి సంఘం జిల్లా అధ్యక్షులు బొడికే పోచయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవత్ రాజేందర్, కాలేరు యోగి, జిల్లా కోశాధికారి మధు, వంజరి సంఘం అధ్యక్షులు మావురం ప్రభాకర్. శివంపేట మండల అధ్యక్షుడు, గౌరీ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నవత్ కిరణ్, వంజరి నాయకులు రామచంద్రం, లక్ష్మణ్, ఆముద రాజు, ఎదగని అంజయ్య, కొండేరు ప్రభాకర్, ధనంజయ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చేపడతాం

- మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్

నవ తెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్



మున్సిపల్ పరిధిలోని వార్డులలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను చేపట్టనున్నట్టు మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 9,6,1వ వార్డు లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు కాలానీలలో పర్యటించి, వార్డులలో సమస్యలు తెలుసుకొని ప్రజలకు కావలసిన సౌకర్యాల కోసం అడిగి తెలుసుకున్నారు. ఇంకా వార్డులలో మిగిలిన అండర్ డ్రైనేజీ, రోడ్డు పనులు ప్రజలకు అవసరమైన చోట తెలుసుకొని తొందరలోనే పనులు పూర్తి చేయాలని అధికారిలను ఆదేశించారు. మున్సిపల్‌లో పారిశుధ్యపరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్టు మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజు, రవీందర్ గుప్త, సత్య లింగం,మున్సిపల్ మేనేజర్ రఘు వరన్, ఆర్ఐ రమేష్, నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక

- ఏపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వెల్దుర్తి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన దళిత బంధు యూనిట్లు లబ్ధిదారులను గ్రామాల్లో ఎంపిక చేయడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ మెదక్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రతి గ్రామ పంచాయతీకి రూ.15 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా ఎన్ఆర్ఈజీఎస్‌లో జరిగిన పశువుల షెడ్లు ఇంకుడు గుంతలు పొలాల వద్ద కల్లాలు నిర్మించుకున్న వారికి బిల్లులు రాలేదని రామంతపూర్ తండా గ్రామ సర్పంచ్ పకీర గోపి సభ దృష్టికి తెచ్చారు. ఎంపీపీ కలుగజేసుకొని బిల్లులు ఇప్పించాలని ఏపీఓ రాజుకు సూచించారు. ఆర్ అండ్ బి ఏఈ మాట్లాడుతూ గుమ్మడిదల నుంచి మెదక్ పిల్లి కొట్టాల వరకు ఉన్న రోడ్డును రెండు వరసల రహదారి నిర్మాణానికి రూ.59 కోట్ల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మిషన్ భగీరథలో డ్రైనేజీ నీరు కలుస్తుందని దుర్వాసన పురుగులు వస్తున్నాయని ఆ నీటితో మేము ఎలా వాడుకునేదని సభలోని ప్రజా ప్రతినిధులు అధికారులపై మండిపడ్డారు. ఏదులపల్లి గ్రామానికి నాలుగు సంవత్సరాల్లో మిషన్ భగీరథ నీరు నాలుగు రోజులు కూడా రాలేదని గ్రామ సర్పంచ్ భూములు సభ దృష్టికి తీసుకురాగా పిఆర్ డీఈ కిషన్ కల్పించుకొని గ్రామీణ ప్రాంతాల్లోని మంచినీటి పథకాల ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని సూచించారు. ఈఓ పిఆర్‌డి విగ్నేశ్వరకు ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు ఆర్టీసీ పిఆర్ఓ పోచయ్య మాట్లాడుతూ వెల్దుర్తి నుంచి వయా గుమ్మడిదల మీదుగా సికింద్రాబాద్ వరకు బస్సు నడపాలని తమకు ఫిర్యాదు వచ్చిందన్నారు. వెల్దుర్తి నుంచి తూప్రాన్ మీదుగా జేబీఎస్ వరకు బస్సు నడపాలని సభ ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు కోరారు వెంటనే స్పందించిన ఆయనపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నరసాపూర్ డిపోకు చెందిన బస్సులను వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి తహసీల్దార్ తులసిరాం జెడ్పిటిసి రమేష్ గౌడ్ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఎంపీటీసీ మోహన్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-వెల్దుర్తి

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది చీకటిని పారదోలి వెలుగులు నింపేదే గురువు అని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో హైస్కూల్ ప్రాంగణంలో ఉత్తమ ఉపాధ్యాయులను జెడ్పీటీసీ రమేష్ గౌడ్, ఎంఈఓ యాదగిరి, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా రాథోడ్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా తెలుగు పండితులు సాయిరాం శర్మ, హిందీ పండితులు ఎండి జానీలను హైస్కూల్ ఉపాధ్యాయుల బృందంతో కలిసి శాలువాలతో సన్మానించారు. అంతకు ముందు జ్యోతి ప్రజలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఉపాధ్యాయు డు మార్గదర్శకుడు జ్ఞాన ప్రదాత అన్నారు. ఈ రోజుల్లో సైంటిస్టులు డాక్టర్లు ఎందరో మహానుభావులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారంటే విద్యనే మూలమన్నారు. పాఠశాలలో క్రమశిక్షణకు మారుపేరు ఫిజికల్ డైరెక్టర్ ప్రదీప్ రాథోడ్ సింగ్ అన్నారు. తెలుగులో పద్యాలను వలవేయడంలో వెన్నతో పెట్టిన విద్యగా అవలీలంగా విద్యార్థులకు బోధించే శక్తి సామర్థ్యాలను కలిగిన వ్యక్తి సాయిరాం శర్మ అన్నారు. రాష్ట్ర భాష రాజ్య భాష అయిన హిందీ బోధించడంలో ఆయన కాయనే సాటి అని మహమ్మద్ జానీ అని అన్నారు. ఎంతో క్రమశిక్షణతో చదివి జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచిన ఘనత ప్రధానోపాధ్యాయుడు సాంబయ్యకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఎంఈఓ యాదగిరి ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఎస్ జి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరికల వెంకటేశం, ఉపాధ్యాయులు ఉన్నారు.

# అంగన్వాడీ సెంటర్ల తాళాలను పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్లు హెల్పర్లు సమ్మెలో ఉండగా అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మనోహరాబాద్ మండల అంగన్వాడీలతో కలిసి మనోరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ నుండి అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారని తెలిపారు. మన మెదక్ జిల్లాలో కూడా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఇట్టి నిరవధిక సమ్మెకు సంబంధించిన నిరవధిక సమ్మె నోటీసును జిల్లా కలెక్టర్‌కు, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారికి, అలాగే జిల్లాలో ఉన్న సీడీపీఓ లకు సమ్మె నోటీసు ఇచ్చినట్టు తెలిపారు. ఈ నెల 11 వ తేదీన మనోహరాబాద్ మండలంలో ఉన్న ఆగన్వాడీ టీచర్లు, ఆయాలు నిరవధిక సమ్మెలో ఉన్నారని, వీరు నిరవధిక సమ్మెలో ఉండగా గుర్తుతెలియని దుండగులు 16 అంగన్వాడి సెంటర్‌ల తాళాలు పగలగొట్టడం జరిగిందన్నారు. సెంటర్ తాళాలను పగలగొట్టిన వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు ఎస్.ఐ కరుణాకర్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తులసీ, సుశీల, సునీత,జ్యోతి, రమాదేవి, కుథిలీ బాయ్, తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ రగడ




- బీఆర్ఎస్‌లో రెబల్స్ బెడద
- పట్టువీడని ఆశావాహులు

నవతెలంగాణ-మెదక్

ఎన్నికల వేళ రాజకీయ రగడ రాజుకుంటుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు హ్యాట్రిక్ కోసం ప్రయత్నిస్తుండగా, రెబల్ అభ్యర్థులు తమకే టిక్కెట్ కేటాయించాలని పట్టుపడుతున్నారు. ఎవరికి టిక్కెట్ ఇవ్వకున్నా పార్టీ మారైనా బరిలో నిలుస్తామని సంకేతాలివ్వడంతో అధిష్టానం అయోమయానికి గురవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. మెదక్ జిల్లాలోని మెదక్ నియోజకవర్గంలో పద్మాదేవేందర్ రెడ్డిని, నర్సాపూర్‌లో మదన్ రెడ్డిలను ప్రజలు ఓట్లేసి రెండు సార్లు ఎమ్మెల్యేలుగా భారీ మెజారిటీతో గెలిపించడంతో జిల్లాలో బీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తిగా కొనసాగుతుంది. ప్రజల ఆకాంక్ష మేరకు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా రెండు పర్యాయాలు ఆయా నియోజకవర్గాల్లో ఇద్దరు ఎమ్మెల్యేలు అభివృద్ధి పనులను ఆచరణలో అమలు చేశారు. అయితే కరోనా విపత్కర పరిస్థితుల్లో రెండేళ్లు ఎలాంటి అభివృద్ధి పనులు చేసేందుకు సాధ్యం కాకపోవడం, వరుసగా రెండు పర్యాయాలు ఆయా నియోజకవర్గాల్లో ఒక్కరే ఎమ్మెల్యేగా కొనసాగడంతో అటు ప్రజల్లో, ఇటు పార్టీ కిందిస్థాయి నేతల్లో కాస్త వ్యతిరేకత వ్యక్తమైంది. ఇదే క్రమంలో ఉద్యమ కాలం నుంచి జెండాలు పట్టుకొని పనిచేసిన కొందరు కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు తమకు సముచిత స్థానం ఇవ్వడం లేదనే మనస్తాపంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ అసమ్మతి వర్గంగా ఏర్పాటయ్యారు. అక్కడి నుంచే బీఆర్ఎస్‌లో ఇంటి పోరు మొదలైందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే కొత్త నాయకత్వం కావాలనే కోరిక అసమ్మతి వర్గంలో బలపడిందని రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తున్నాయి.

### పట్టువీడని ఆశావాహులు

మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే టిక్కెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ రోహిత్ ఆశించారు. ఎవరికివారు వర్గాలను ఏర్పాటు చేసుకొని టిక్కెట్ దక్కించుకునేందుకు సాధ్యమైనంత ప్రయత్నాలు చేశారు. అయితే అధినేత కేసీఆర్ మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితాలోనే మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పద్మా దేవేందర్ రెడ్డి పేరును ప్రకటించారు. బీఆర్ఎస్ తొలి జాబితా విడుదల చేసిన తరువాత మెదక్‌లో జరిగిన తొలి భారీ బహిరంగ సభలో పద్మ నా బిడ్డ, ఆమెను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీఎం కేసీఆర్ ప్రజలను కోరారు. సీఎం ప్రకటనతో బీఆర్ఎస్ మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో అందరికీ క్లారిటీ వచ్చింది. దీంతో మెదక్ ఎమ్మెల్యే టిక్కెట్‌పై అప్పటి వరకు ఆశలు పెట్టుకొని రాజకీయ వ్యూహాలు రచించిన ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి సీఎం ప్రకటనతో ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. కాగా బీఆర్ఎస్ అసమ్మతి వర్గీయులు పద్మాదేవేందర్ రెడ్డికి టిక్కెట్ కేటాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించడం వివాదాలకు దారితీసింది. ఇకపోతే మెదక్ నియోజకవర్గం బీఆర్ఎస్ టిక్కెట్ రేసులో ఉన్న మరో నాయకుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు కుమారుడు మైనంపల్లి రోహిత్ గత ఆరునెలలుగా సోషల్ సర్వీస్ పేరిట నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. మెదక్ ఎమ్మెల్యే స్థానం కోసం మైనంపల్లి పట్టు వీడకపోవడం సర్వత్రా ఆసక్తి నెలకొంది. మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ మైనంపల్లి హనుమంత్ రావు పేరును ప్రకటించినప్పటికీ, కుమారుడు రోహిత్‌కు మెదక్ బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కుమారుడి కోసం టిక్కెట్ ఆశించి భంగపడిన హనుమంత్ రావు ఇటీవల తిరుపతి దేవస్థానం వేదికగా మంత్రి హరీశ్ రావుపై చేసిన సంచలన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపింది. బీఆర్ఎస్ టిక్కెట్ తండ్రీ కొడుకులు ఇద్దరికి కావాలని, లేదంటే ప్రత్యామ్నాయం వైపు అడుగులు వేస్తామని మైనంపల్లి స్పష్టతనిచ్చారు. ఇందులో భాగంగానే మైనంపల్లి పార్టీ మారైనా బరిలో నిలిచేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ అధిష్టానం తండ్రీ కొడుకులు ఇద్దరికీ టిక్కెట్లు ఇచ్చేందుకు అంగీకరించడంతో ఈ నెల 17న తుక్కుగూడలో జరిగే భారీ బహిరంగ సభలో సోనియా గాంధీ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ముమ్మరంగా ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్ పార్టీ పెద్దలు మైనంపల్లిని దూరం చేసుకోవడం ఇష్టం లేక బుజ్జగింపు చర్యలు చేడుతూ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

# ప్రజాబలం ఉన్న వ్యక్తిని.. ప్రజాక్షేత్రంలోనే ఉంటా

- నర్సాపూర్ టిక్కెట్‌పై వస్తున్న అపోహలను ఎవరు నమ్మొద్దు
- తప్పకుండా బరిలో ఉంటా భారీ మెజార్టీతో గెలుస్తా
- బస్సు ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ- చిలిపిచేడ్

ప్రజాబలం ఉన్న వ్యక్తిని.. ప్రజాక్షేత్రంలోనే ఉంటా.. నర్సాపూర్ టికెట్‌పై వస్తున్న అపోహలను ఎవరు నమ్మొద్దు.. అంటూ నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం చిలిపిచెడ్ మండలం సోమక్కపేట గ్రామంలో ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సునీత లక్ష్మారెడ్డికి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వని నేను వద్దనను నేను పార్టీ కోసం కష్టపడ్డ... నాకు ఎమ్మెల్యే పదవి చాలు. 115 సీట్లు ప్రకటించి అందులో నర్సాపూర్ ప్రకటించకపోవడం తెలంగాణకు అవమానం అన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం కోసం కౌడిపల్లి నుంచి సోమక్కపేట మీదుగా జోగిపేటకు బస్సు సౌకర్యం కల్పించడం సంతోషకరంగా ఉందన్నారు. అలాగే తమపై నర్సాపూర్ బీఆర్ఎస్ టికెట్ తనకురాదని కొందరు తప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటిది ఎవరు నమ్మొద్దని కార్యకర్తలకు, ప్రజలకు సూచించారు. తప్పకుండా నర్సాపూర్ టికెట్ తనకే వస్తుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆశావహులు ఎవరైనా ఉంటే వారికి అధిష్టానం ఎమ్మెల్సీ ఇచ్చి డిప్యూటీ సీఎం లేదా హోంమంత్రి ఇచ్చినా తనకు అభ్యంతరం లేదని, నర్సాపూర్ టికెట్ మాత్రం తనకే వస్తుందని ఏదేమైనా టికెట్ మాత్రం వదిలే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ఎన్నోఏళ్ళుగా ప్రజాక్షేత్రంలో ఉంటూ రాజకీయంగా కార్యకర్తలను తయారు చేసుకొని గ్రామ గ్రామాన నిద్ర చేసిన సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాబలం ఉన్న వ్యక్తిని ప్రజలు తనను తప్పకుండా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తారని తనకు పూర్తి భరోసా ఉందన్నారు. 115 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసిన అధిష్టానం నర్సాపూర్ టిక్కెట్లును పెండింగ్‌లో పెట్టడం నర్సాపూర్ నియోజకవర్గానికే కాకుండా రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీకే అవమానమన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో ఎమ్మెల్యేగా ఉంటూ మచ్చలేని నాయకునిగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నానే తప్ప ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఇప్పటికే ఎన్నో




అభివృద్ధి పనులు చేశానని మరిన్ని పనులు చేయాల్సి ఉందని వాటిని పూర్తిచేసి తన కలను నెరవేర్చుకుంటానని తెలిపారు. అందుకోసం మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా తప్పకుండా బరిలో ఉంటానని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు చేసుకోవాలి

- తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి .తూప్రాన్ డిఎస్పి యాదగిరి రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని యాదవ సంఘం ఫంక్షన్ హాల్‌లో సిఐ షేక్ లాల్ మధార్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పి యాదగిరి రెడ్డి , ఆర్డీవో శ్రీనివాసులు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా వినాయక, నవరాత్రి ఉత్సవాలు , మిలాద్ ఉన్ నబి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఏ మతం వారికే గొప్పదని ఇతరుల మతాలను కించపరుస్తూ అశాంతిని కలిగించకూడదని హెచ్చరించారు. వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించే ముందు పోలీస్ అధికారుల విద్యుత్ శాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఇది పర్మిషన్ కాదని కేవలం ఇంటిమేషన్ మాత్రమేనని సూచించారు. రాత్రి వేళల్లో ఖచ్చితంగా మండపంలో ఉత్సవ నిర్వాహకులు పడుకోవాలని సూచించారు. మండపాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలను పాల్పడవద్దని, కేవలం భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని అన్నారు. అనంతరం సిఐ షేక్ లాల్ మదర్ మాట్లాడుతూ హిందూ ముస్లిం అనే భేదం లేకుండా కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలని సూచించారు. ఆన్లైన్ ప్రాసెస్‌ను పూర్తి చేయని వాళ్ళు ఈ రెండు రోజుల్లో పూర్తి చేసుకోవాలని వెల్లడించారు. గొడవలకు తావు లేకుండా వినాయక నిమజ్జనాలను పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని డీజేలు ఏర్పాటు చేసుకొని ఇబ్బందులకు గురి కావద్దన్నారు. సాధ్యమైనంతవరకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, తహసీల్దార్ కమలాద్రి, ఆర్డిఓ మార్టిన్ లూథర్, ఎలక్ట్రిసిటీ ఏడి భాస్కర్ రెడ్డి, శివాలయం పూజారి వీరప్ప గురూజీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

వినాయక ఉత్సవాలను ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో కలిసిమెలిసి నిర్వహించుకోవాలని మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మనోహరాబాద్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వినాయక మండపాల వద్ద ప్రతిరోజు ఇద్దరు రాత్రి సమయంలో ఉండాలని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వినాయక మండపాలకు విద్యుత్ శాఖ నుంచి డీడీలు కట్టి అనుమతులు తీసుకోవాలని వర్షా కాలం కావడంతో వర్షాలతో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన పేర్కొన్నారు. వినాయక చవితితో పాటు ముస్లిం సోదరుల పండగ మిలాద్ ఉన్నవి పండగలు ఉన్నందున మతసామరస్యంతో శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం కలాకల్ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు ఎలాంటి పండగలైన హిందూ ముస్లిం తేడా లేకుండా కలిసిమెలిసి నిర్వహించుకున్నామని, మతసామరస్యంలో ఆదర్శంగా ఉంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో కార్యాలయ సూపరిటెండెంట్ కృష్ణమూర్తి, పోతారం సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి, మైనారిటీ మండల నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ జావిద్ పాషా, నవీన్ పంతులు, మండలంలోని విగ్రహ ఏర్పాట్ల యువకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

రానున్న వినాయక చవితి మిలాద్ ఉన్ నబీ పండగలను పురస్కరించుకుని మండల పరిధిలోని అన్ని గ్రామాల మత పెద్దలు, వినాయక మండప నిర్వాహకులతో ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో





ఎస్ఐ మాట్లాడుతూ వినాయక చవితి , మిలాద్ ఉన్ నబీ పండగలను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అన్నారు. వినాయక మండప నిర్వాహకులు విగ్రహ ప్రతిష్ఠ కొరకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. వినాయక మంటపాల నిర్వాహకులకు పలు సూచనలు, జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాలేరు యోగి, జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ చాంద్ ఖురేషి, ఏఎస్ఐ మానిక్ ప్రభు, పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అనంతరం జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి ఆధ్వర్యంలో నార్సింగి గ్రామ నూర్బాష్ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ గఫ్ఫార్ మైనారిటీ సభ్యులు ఎస్ఐ అహ్మద్‌కు శాలువా తో సన్మానించారు.

# కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ , నియోజకవర్గ ఇన్చార్జ్ భాస్కర్ యాదవ్



నవతెలంగాణ-నర్సాపూర్

ఈ నెల 17న హైదరాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదిన నిర్వహించే సోనియా గాంధీ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భాస్కర్ యాదవ్, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్‌లు అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన సమీకరణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భాస్కర్ యాదవ్, తో పాటు టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని అన్నారు .తుక్కుగూడ లో నిర్వహించే విజయభేరి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో ఐదు డిక్లరేషన్ చేస్తారని తెలిపారు. ఈ ఐదు సూత్రాల పథకం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. తిరగబడదాం తరిమి కొడదాం అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ విజయ బేరి సభకు నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి 25 వేల మందిని సోనియా గాంధీ బహిరంగ సభకు తరలిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు సోనియా గాంధీ విజయభేరి బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ,మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, నాయకులు రాధాకృష్ణ గౌడ్ ,శ్రీశైలం యాదవ్, మల్లేష్,, బ్రాహ్మణపల్లి ఆనంద్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నవ తెలంగాణ-నిజాంపేట



17న సోనియా గాంధీ సభకు నిజాంపేట మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగం గౌడ్ కోరారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ తెలంగాణకు వస్తున్న శుభ సందర్భంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు మహిళా కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు అందరినీ సమన్వయం చేసుకొని సభను విజయవంతం చేయాలన్నారు. రాబోయే రోజులలో బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## రిటైర్డు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

రిటైర్డు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సిద్దిపేట, చిన్నకోడూరు, నంగునూరు, కొండపాక మండల శాఖల సయుక్త ఆధ్వర్యంలో సర్వ సభ్యసమావేశం మహంకాళి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.ఆర్ .సి లేదా మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలన్నారు. ఇ.హెచ్.యస్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందించాలనీ, పెండింగ్‌లో ఉన్న మూడు విడతల కరువు భృతి విడుదల చేయాలని, ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్లను వ్యక్తిగత ఖాతాలలో జమచేయాలన్నారు. ఇతర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, జి.మహంకాళి, ఎ.భూంరెడ్డి, ఎ.రాములు, వి.గాల్ రెడ్డి, వి.ఎల్లారెడ్డి, యం.సుందరయ్య డి.రాజిరెడ్డి, జైన సత్యం తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో సీపీఐ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా శుక్రవారం హుస్నాబాద్‌లోని అనభేరి ప్రభాకర్ విగ్రహనికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి, హుస్నాబాద్ నుంచి మహమ్మదాపూర్ వరకు ర్యాలీ నిర్వహించారు .

## జూనియర్ ఇంటర్ విద్యార్థులకు మాస్టర్ మైండ్స్ ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ-సిద్దిపేట

భారతదేశంలో అతిపెద్ద కామర్స్ కోచింగ్ ఇన్సిట్యూట్ అయినా మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థలచే జూనియర్ ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నట్లు మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు. సిద్దిపేటలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2023 జూనియర్ ఇంటర్ పరీక్షా ఫలితాలలో (స్టేట్ సిలబస్)లో ఎం.పీ.సీ గ్రూప్‌లో 440, బై.పీ.సీ గ్రూప్‌లో 410, ఎం.ఈ.సీ గ్రూప్‌లో 450, సీ.ఈ.సీ గ్రూప్‌లో 450, ఆపైన మార్కులు పొందిన విద్యార్థినీ, విద్యార్థులను ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్మైండ్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించి, ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతోఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు సిద్దిపేట షిరిడి సాయిబాబా గుడి దగ్గర ఉన్న మున్నూరు కాపు సంక్షేమ సంఘం హాల్‌లో ప్రతిభ పురస్కారాలు, నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చే విద్యార్థులు వారి యొక్క గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు/ కాలేజీ ఐ.డి కార్డు), జూనియర్ ఇంటర్ పరీక్షలలో సాధించిన మార్కుల జాబితా (ఇంటర్నెట్ కాపీ) తీసుకొని రావాలని సూచించారు. విద్యార్థులు తమ పేర్లను ఉచిత రిజిస్ట్రేషన్ కొరకు 9100024061 లేదా 9248733323 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన అంగన్వాడీలు



నవతెలంగాణ-తొగుట

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మె శుక్రవారంతో 5వ రోజుకు చేరుకుంది. సమ్మెపై ప్రభుత్వం స్పందించకుండా మొద్దు నిద్రపోతుందని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా అంగన్వాడీలకు రూ.26 వేల వేతనం అందించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు పని భారం పెంచుతూ పై అధికారులు వేధింపులకు గురిచేయడం ధారుణమన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వసంత, మాధవి, అనిత, జ్యోతి, వీణ, శ్యామల, శోభ, దేవమ్మ, భాగ్య తదితరులు ఉన్నారు.

## హుస్నాబాద్ మార్కెట్‌లో స్వచ్ఛత హీ సేవ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. కూరగాయల మార్కెట్‌లో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలతో కలిసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న గడ్డిని తొలగించారు. డ్రైనేజ్ క్లీన్, ప్లాస్టిక్ కవర్లు వేరడం, రోడ్లను ఊడవడం, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు స్వర్ణలత, పేరుక భాగ్యరెడ్డి, రత్నమాల, కోఆప్షన్ మెంబర్స్ శంకర్ రెడ్డి, ఆయుబ్, శ్రీలత, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్స్ శారద, వెంకటేష్, మమత, భవాని, ఈ.వెంకటేష్, సారయ్య, ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జాలిగాములో పోషక వారోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం జాలిగామ అంగన్వాడి సెంటర్‌లో పోషక వాత్సవ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి గర్భిణీలు బాలింతలు కిషోర్ బాలికలు పోషకాహారంపై రక్తహీనత పోషకాహార చూపించి ధాన్యాల్లో ఉన్న పోషక ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య గజ్వేల్ ఎంపీపీ దాసరి అమరావతి శ్యామూన్ మాట్లాడుతూ అంగన్వాడీలు ఇచ్చే అనుబంధం పోషక ఆహారం అందరూ ఊహించుకోవాలని ప్రైవేటు పాఠశాలలు అంగన్వాడి సెంటర్లకు అందరూ రావాలని వివరించారు. మొదటి 1000 రోజులు గర్భిని నుంచి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు ఏ ఒక్కరోజు కూడా తప్పకుండా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని మేడం ఎంపిటిసి బూరుగుపల్లి రాజు రెడ్డి సర్పంచ్ మాసాపురం శివయ్య ,అనిత అంగన్వాడి టీచర్స్ సునీత అనిత వార్డ్ మెంబర్స్ సురేష్ నర్సమ్మఆశ వర్కర్స్ లావణ్య అరుణ్ జ్యోతిఅంగన్ వాడి హెల్పర్స్ రాజమ్మ ఐలమ్మ రాజేశ్వరి తదితరులు హాజరయ్యారు.

## ఎంపీటీసీ మెరుపుల సరస్వతి మృతి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

మండల పరిధిలో చిన్నగుండెవెల్లి గ్రామానికి చెందిన ప్రస్తుత ఎంపీటీసి, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకురాలు మెరుపుల సరస్వతి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి హరీష్ రావు వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతి బాధాకరమని , నిరంతరం గ్రామ, మండల అభివృద్ధిపై పరితపించే నాయకురాలని, పార్టీకి, గ్రామానికి అందించిన సేవలను కొనియాడారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తు, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.

## ఆన్‌లైన్ విధానంలో ఉపన్యాస పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఆన్‌లైన్ విధానంలో మహాత్మా గాంధీ జీవన విధానం ఆలోచనలు అనే అంశంపై ఉపన్యాస పోటీలు జూరి సభ్యుల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి మూల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారన్నారు. హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఉపన్యాసం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో 9 మంది పాల్గొన్నారని, వీరిలో రాకేష్ చిట్యెలా సంగారెడ్డి జిల్లా నుండి గెలుపొందారని, తదుపరి రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారు జాతీయ స్థాయిలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సువర్ణ దేవి, భాస్కర్ బేతి, నాగేశ్వర్ రావు, సాయి రామ్, కిరణ్ కుమార్, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు

- మానవత్వాన్ని చాటుకున్న మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు



నవతెలంగాణ-తొగుట

ప్రమాదంలో గాయపడిన వారిని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉళ్ళెంగల సాయి కుమార్ స్వంత వాహనంలో ఆసుపత్రికి తీసుక వెళ్లి మానవత్వాన్ని చాటుకన్నారు. శుక్రవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన మోహిన్, దౌల్తాబాద్ గ్రామానికి చెందిన నాగరాజు మోటార్ సైకిళ్ళు ఎదురెదురుగా వచ్చి ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం అంబులెన్స్ కు ఫోన్ చేయగా సమయానికి ఆంబులెన్స్ రాక పోవడంతో వారిని తన సొంత వాహనంలో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# 30 ఏళ్ల కళ నెరవేరనున్న వేళ.!

- రూ.30 లక్షలతో వైకుంఠధామం
- ఎంపీ చొరవతో శరవేగంగా పనులు

నవతెలంగాణ-దుబ్బాక

ఆ ఊరికి ఆరడుగుల జాగ కరువైంది. ఎవరైనా చనిపోతే దహణ సంస్కారాలకు అష్ట కష్టాలు పడాల్సిందే. సొంత స్థలం ఉన్నవారు కార్యం కానిస్తుండగా జాగ లేనివారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దహన సంస్కారాలు చేయడానికి ఆ ఊరికి చిన్న కుంటే దిక్కు. ఏళ్ళ తరబడి ఆ కుంటలోనే అంతిమ సంస్కారాల్ని కానిస్తూ వస్తున్నారు. వర్షాకాలంలోనైతే పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉండేది. కింద చూస్తే కుంట నీళ్లు, పైనుంచి కురుస్తున్న వర్షపు చినుకులతో దహన సంస్కారాలకు తీవ్ర ఆటంకంగా ఉండేది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమేర్పడ్డాక రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో తెలంగాణ ప్రభుత్వం వైకుంఠధామాల నిర్మాణాలను చేపట్టింది. ఇక్కడ మాత్రం అనువైన స్థలం లేకపోవడంతో నిర్మాణానికి నోచుకోలేదు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో సుమారు 3 వేల పైచిలుకు జానాభా ఉంది. 3 వార్డులు (10,11,12) ఉన్నాయి. ఇన్నాళ్ళు గ్రామంగా ఉన్న లచ్చపేటను అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదేళ్ల కిందట దుబ్బాక మున్సిపాలిటిలో విలీనం చేసింది. మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాల్లో స్మశాన వాటికలున్నా లచ్చపేట వార్డులో మాత్రం స్మశాన వాటిక లేకుండా పోయింది. లచ్చపేట నుంచి పెద్ద చీకోడుకు వెళ్లే దారిలో ఊరి చివరనున్న కుంటలోనే దహన సంస్కారాల్ని కానిచ్చేవారు. స్మశాన వాటిక లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లచ్చపేట వార్డు ప్రజలకు త్వరలో దహన సంస్కారాల కష్టాలు తీరనున్నాయి. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి చొరవతో వైకుంఠధామం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 11వ వార్డు



కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ అకుంఠిత దీక్ష, పట్టుదలతో 1 ఎకరా స్థలంలో చేపట్టిన వైకుంఠ ధామ నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి కానున్నాయి.

### ప్రత్యేక సౌకర్యాలతో...

రూ.30 లక్షల పట్టణ ప్రగతి నిధులతో చేపట్టిన వైకుంఠధామం పనులు చకచకా జరుగుతున్నాయి. ప్రజలకు ఎలాంటి ఇక్కట్లు కలగకుండా మృతి చెందిన వారికి సంస్కారాలు నిర్వహించేందుకు బర్నింగ్ పాయింట్, నీటి సౌలభ్యం కొరకు బోర్, టాయ్ లెట్‌లు, మహిళలకు స్నానపు గదులు, వెయిటింగ్ హాల్, గార్డెనింగ్, సిమెంట్ బల్లలు వంటి ప్రత్యేక సౌకర్యాలతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం బర్నింగ్ పాయింట్, ప్రహరీ గోడ పనులు పూర్తయ్యాయి.

### ఊరికి మంచి చేయాలన్న తపన...

పుట్టిన ఊరుకు మంచి చేయాలన్న తపన తనలో ఉండేది. తన భార్య కౌన్సిలర్‌గా గెలిచాక తమ వార్డులో స్మశాన వాటిక నిర్మాణం కోసం మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డిలను పట్టుబట్టాము. తమ అభ్యర్ధనను మన్నించి వెంటనే నిధులు మంజూరు చేశారు. వైకుంఠధామ నిర్మాణం కోసం కొంత స్థలాన్నివ్వాలని ఇదే వార్డుకు చెందిన నిమ్మ భాగ్యమ్మ, నిమ్మ శ్రీకాంత్‌లను ఒప్పించాము. దీంతో వారు 20 గుంటల స్థలాన్నిచ్చేందుకు అంగీకరించారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ ప్రభాకర్ రెడ్డిలకు, అలాగే స్థల దాతలు నిమ్మ భాగ్యమ్మ, నిమ్మ శ్రీకాంత్‌లకు కౌన్సిలర్ శ్రీజ భర్త బీఆర్ఎస్ నాయకులు నందాల శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



బీఆర్ఎస్ నాయకులు నందాల శ్రీకాంత్

### ప్రత్యేక నిదులు కేటాయించినందుకు కృతజ్ఞతలు

నందాల శ్రీజ శ్రీకాంత్, 11 వ వార్డు కౌన్సిలర్, దుబ్బాక మున్సిపాలిటీ

30 ఏళ్లుగా లచ్చపేటలో స్మశాన వాటిక లేక దహన సంస్కారాలకు అనేక ఇబ్బందులు పడ్డాము. వర్షాకాలంలో ఓవైపు వర్షం మరోవైపు చిత్తడి భూమి, బురదలో దహన సంస్కారాలు నిర్వహించడం తీవ్రంగా కలచివేసింది. వార్డుకు చెందిన నిమ్మ భాగ్యమ్మ, నిమ్మ శ్రీకాంత్‌లను ఒప్పించి ఎకరా స్థలంలో నూతనంగా వైకుంఠధామం నిర్మించడం జరుగుతుంది. 20 గుంటల స్థలాన్ని ఇచ్చినందుకుగాను దాతలు భాగ్యమ్మ, శ్రీకాంత్ లకు చెరొక డబుల్ బెడ్ రూమ్ ఇంటిని కేటాయిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. సీఎం కేసీఆర్, జిల్లా మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు. వీరి ప్రత్యేక సహకారంతోనే లచ్చపేట వాసుల 30 ఏళ్ల కల త్వరలోనే నిజమవుతుందని హర్షం వ్యక్తం చేశారు.

## రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో కుల సంఘాలు కలిసి రావాలి

- మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పాల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్
- 5వ రోజు దీక్షలో కూర్చున్న మున్నూరు కాపు సంఘం నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో అన్ని కుల సంఘాలు కలిసి రావాలని మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పాల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ కోరారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శుక్రవారం 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో చేర్యాల పట్టణ మున్నూరు కాపు సంఘం నాయకులు కూర్చోగా వారికి జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి కండువాలు కప్పి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రిలే నిరాహారదీక్షల నిర్వహణ కోసం మున్నూరు కాపు సంఘం తమ వంతుగా రూ.1116ల ఆర్థిక సాయాన్ని జేఏసీ నాయకులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంగా, తాలూకాగా ఒక వెలుగు వెలిగిన చేర్యాల ప్రస్తుతం అస్తిత్వాన్ని కోల్పోయి ఈ ప్రాంతాన్ని కుక్కలు చించిన విస్తరిలాగా విడదీసి ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు స్పందించి చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించడానికి ముఖ్యమంత్రిని ఒప్పించి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించేలా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజలు తిరుగుబాటు చేయక తప్పదని హెచ్చరించారు. ఈ దీక్షలకు మద్దూరు జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, కౌన్సిలర్ ముస్త్యాల తార యాదగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు తడక లింగమూర్తి, కొమురవెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్ కందుకూరి సిద్దిలింగం, టీడీపీ మండల అధ్యక్షుడు కురారం బాలనర్సయ్య, బిజ్జ రాము, బండి సుదర్శన్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం చేర్యాల పట్టణ కార్యదర్శి పిల్లి చంద్రం, యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు వెలుగల దుర్గయ్య, అవుశర్ల నర్సింహులు, దాసరి నర్సింహులు, అవుశర్ల భాస్కర్, దాసరి అనిల్ కుమార్, తాడెం ప్రశాంత్, పిల్లి బాలమల్లు, అవుశర్ల కిష్టయ్య, వెలుగల బాల్ నర్సయ్య, ఖాత నాగరాజు, పిల్లి బాబూరావు, అల్లం శ్రీనివాస్, పిల్లి లక్ష్మణ్, కాసుల భాస్కర్, అవుశర్ల శివ కృష్ణ, వెలుగల సంతోష్, వెలుగల మల్లేశం, తాడెం వెంకట స్వామి, అనంతుల వేణు గోపాల్, బత్తుల ప్రభాకర్, ఉట్లపల్లి మల్లయ్య, అవుశర్ల విమల్, ఆకుల మల్లేశం పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకురావడం బిజేపీ నైతిక బాధ్యత

- మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జి మల్లిగారి యాదయ్య



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సి నైతిక బాధ్యత బీజేపీ మీద ఉందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంఛార్జి మల్లిగారి యాదగిరి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణలు అన్నారు. సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ముందు ఎంఎస్పి చేర్యాల డివిజన్ ఇంచార్జి సనువాల ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం 4వ రోజు నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ నోటితో మాటలు చెప్పడం, కాగితాల మీద తీర్మానం చేయడం ఆపేసి ఆచరణలో నిజాయితీ చూపెట్టుకోవాలన్నారు. " బిజేపీ ఏదైనా ఒక సామాజిక అంశానికి సుదీర్ఘ కాలం మద్దతుగా ఉన్నదంటే అది కేవలం ఎస్సీ వర్గీకరణకు మాత్రమేనన్నారు. అయితే మద్దతు మాటలకు పరిమితం అయిందని, ఆచరణను గాలికి వదిలేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ విస్మరిస్తే బిజేపీ చారిత్రక తప్పిదం చేసినట్లు అవుతుందన్నారు. మాదిగల ఓట్ల గురించే తప్ప వర్గీకరణ మీద కాంగ్రెస్‌కు దృష్టి లేదన్నారు. ఇప్పుడైనా నిజాయితీగా కాంగ్రెస్ ముందుకు రావాలని, హైదరాబాద్ లో జరగనున్న( సిడబ్ల్యుసి )సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ మీద తీర్మానం చేసి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధానమంత్రికి పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని కోరుతూ లేఖలు రాయాలని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్క పల్లి రాజు, మహాజన సోషలిస్టు పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పేర్క పర్శ రాములు, నాయకులు, సనువాలా ప్రసాద్, దర్శనం వెంకటేష్, సుందారగిరి భాస్కర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 4 కిలోల ఓవేరియన్ మాస్ కణతి తొలగింపు

- దుబ్బాక ఆసుపత్రిలో మరో అరుదైన ఆపరేషన్





నవతెలంగాణ-దుబ్బాక

నాలుగేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్న ఓ మహిళకు దుబ్బాక వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా విజయవంతంగా కణతుల్ని తొలగించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింఘ్ వెల్లడించారు. కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రానికి చెందిన రాపర్తి విజయ (77) గత నాలుగేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతూ దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరింది. ఆ మహిళకు ఒవేరియన్ మాస్ గడ్డలున్నట్లు గుర్తించాము. వయసు పైబడిన మహిళ కావడంతో హైరిస్క్ తీసుకోవాల్సి వచ్చింది. శుక్రవారం శస్త్ర చికిత్స చేసి నాలుగు కిలోల బరువున్న ఒవేరియన్ మాస్ కణతులను విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఎలాంటి శస్త్ర చికిత్సలు, వైద్య, ఆరోగ్య సేవల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా 100 పడకల ఆసుపత్రికి రావాలని సూచించారు. తమ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. వైద్య బృందం, ఆసుపత్రి సిబ్బందిని పలువురు అభినందించారు.

## పంచాయతీ పరిధిలో ఉన్న షట్టర్లకు 20న వేలం

నవతెలంగాణ-తొగుట

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న షట్టర్లకు వేలం నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి శ్యామల తెలిపారు శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ డివిజనల్ పంచాయతీ ఉత్తర్వుల ప్రకారం తొగుట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 34 షటర్లకు ఈ నెల 20వ తేదీన ఉదయం 10 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నామన్నారు. 2023-24, 2024-25 రెండు సంవత్సరాలకు వర్తించేలా షట్టర్లు వేలం వేయనున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు స్వంత గ్రామానికి చెందిన వారు అయి ఉండాలన్నారు. వేలంలో పాల్గొనే వారు 19వ తేదీ ఉదయం 10 గంటలోపు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. పాత తహసీల్దార్ కార్యాలయంలో వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు.

## జనగాం తరలి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మద్దూరు

జనగాం జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి మద్దూరు, దూళ్మిట్ట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశంల ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు మంజూరు చేసి పేద విద్యార్థులను డాక్టర్లు గా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పిలుపుమేరకు మద్దూరు, దూళ్మిట్ట మండలాల నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీగా జనగాం తరలి వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, జీడి కంటి సుదర్శన్, సుందరగిరి ప్రవంతి పరశురామ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు చెట్కూరి తిరుపతి, కాసర్ల కనకరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత బంధు దళితుల మధ్యన చిచ్చు పెడుతుంది



నవతెలంగాణ -దుబ్బాక /దుబ్బాక రూరల్

దళితుల ఆర్థికాభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం దళితుల మధ్యన చిచ్చు పెడుతుందని, దీని అమలు తీరు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకునేలా నెట్టేస్తుందని సామాజిక పరివర్తన పాదయాత్ర బృందం నేతలు పి.శంకర్, డా.కుమార్‌లు ఆరోపించారు. ఒకరిద్దరికి కాకుండా రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి ఈ దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత బహుజన ఫ్రంట్, రాష్ట్రీయ మూల్ నివాస్ సంఘ్‌ల ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన సామాజిక పరివర్తన పాదయాత్రలో భాగంగా ఆరో రోజుకు చేరింది. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని గోసాన్ పల్లి, గంభీర్ పూర్, పోతారం, చీకోడ్, రామక్కపేట, మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డు, దుబ్బాక పట్టణ కేంద్రంలో పాదయాత్ర కొనసాగింది. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాజ్యాంగ పీఠికపై విద్యార్థులచే ప్రమాణం చేయించారు. మండల పరిధిలోని ఆరేపల్లిలో 30 కుటుంబాలకు దళిత బందును అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి దళిత కుటుంబాలకు దళిత బందును అందించాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రకు తిరస్ సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు భూంపల్లి మధు, బిఎస్పి నాయకులు మ్యాదరి నర్సింలు, రాజనర్సు, సుద్దాల రాజు, రాజయ్య, బండ నర్సింలు, సురేష్, ఇనుప రాజనర్సు మద్దతు ప్రకటించారు. ఈ పాదయాత్రలో డిపిఎఫ్ రాష్ట్ర నాయకులు దుబాసి సంజీవ్, దాసరి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, నాంపల్లి పలువురు పాల్గొన్నారు.

## నాటకీయ పరిణామాల మధ్య సర్వసభ్య సమావేశం

- బీసీ బందు మా గ్రామానికి ఎందుకు ఇవ్వలేదన్న ఎంపీటీసీలు
- సర్వసభ్య సమావేశానికి కానరాని సర్పంచులు, ఎంపీటీసీలు
- గంటల తరబడి సమావేశానికి ఎదురుచూసిన అధికారులు





నవతెలంగాణ-మిరు దొడ్డి

నాటకీయ పరిణామాల మధ్య సర్వసభ్య సమావేశం కొనసాగింది. సరైన సమయానికి ప్రజాప్రతినిధులు రాకపోవడంతో అధికారులు గంటల తరబడి నిరీక్షించారు. బీసీ బందులో తమకు అన్యాయం జరిగిందని ప్రజా ప్రతినిధులు సమావేశానికి దూరంగా ఉండడంతో, బుజ్జగింపుల పర్వం అనంతరం సమావేశం కొనసాగింది. మిరుదొడ్డి మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశం నాటకీయ పరిణామాల మధ్య మొదలైంది. 11 గంటలకు సర్వసభ్య సమావేశానికి రావల్సిన ప్రజా ప్రతినిధులు, సమావేశ మందిరంలోకి రాకపోవడంతో మధ్యాహ్నం ఒకటిన్నరకు సమావేశం ప్రారంభమైంది. బీసీ బందు పంపిణీలో తమ గ్రామాలకు పూర్తిగా అన్యాయం జరిగిందని సర్పంచులు, ఎంపీటీసీలు ఆరోపించడంతో వెంటనే ఎంపీపీ గజ్జల సాయిలు ప్రజా ప్రతినిధులతో సుమారు రెండు గంటల పాటు బుజ్జగింపు చర్యలు చేపట్టారు. ప్రతి గ్రామానికి బీసీ బందు వచ్చే విధంగా ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని తెలపడంతో ప్రజా ప్రతినిధులు సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. సర్వసభ్య సమావేశానికి ఉదయాన్నే వచ్చిన అధికారులు సుమారు మూడు గంటల పాటు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. అనంతరం గ్రామాల్లో నెలకొన్న రోడ్లు, నీటి సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారు ల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎంపీపీ సాయిలు సూచించారు. ప్రజా ప్రతినిధులు సూచించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మర్యాద పూర్వకంగా ఎస్ఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

తొగుట ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. శుక్రవారం మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు బొడ్డు నర్సింలు, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ కుర్మ యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దేవునూరి పోచయ్య ఎస్ఐ బి.లింగంను కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు లింగంకు కేఆర్ఆర్ పరామర్శ



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కాల్వ లింగం తల్లి ఇటీవలే అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న కేఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి శుక్రవారం జర్నలిస్ట్ లింగంను పరామర్శించారు. రగోత్తంపల్లి సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి పలువురున్నారు.

## జాతీయస్థాయి సాంస్కృతిక శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కోహెడ



అస్సాంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి సాంస్కృతిక శిక్షణా కార్యక్రమానికి మండల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డి.రవివర్మ మాట్లాడుతూ అస్సాంలో సాంస్కృతిక నైపుణ్యాలను, సహపాఠ్యాంశాలపై శిక్షణకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఇట్టి శిక్షణ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే మన రాష్ట్ర పండుగ ఐనటువంటి బతుకమ్మ పండుగను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయులు వారి సాంస్కృతిక ప్రదర్శనను ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు సత్యకుమార్, మంజుల, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో కేసీఆర్‌కు భారీ మెజార్టీ ఇస్తాం

- మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీ ఉద్దీన్ పాలవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి తన్నీరు హరీష్ రావును కలిసి సీఎంను ముచ్చటగా మూడోసారి లక్ష మెజార్టీతో గెలిపిస్తామని తీర్మాన పత్రాన్ని అందించారు. గజ్వేల్ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన సీఎం కేసీఆర్‌ను గెలిపించి మున్సిపల్ పాలకవర్గం సత్తాను చాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బొగ్గుల చందు, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మార్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చన శివకుమార్, బబ్బురి రజిత గౌడ్, మామిడి విద్యారాణి శ్రీధర్, రహీం, అతేల్లి శ్రీనివాస్, షహనాజ్ సమీర్, అల్వాల బాలేష్, తలకొక్కల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, దుంబాల లక్ష్మీ కిషన్ రెడ్డి, వంటేరు గోపాల్ రెడ్డి, కోఆప్షన్లు గంగిశెట్టి రాజు, ఇస్మాయిల్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల వినూత్న నిరసన

నవతెలంగాణ- దుబ్బాక

అంగన్వాడీలకు సంబంధం లేని పనులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ అంగన్వాడి ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. తమ న్యాయ పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఐదు రోజులకు చేరింది. ఇందులో భాగంగా శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట దుబ్బాక మండలాలకు చెందిన అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం తమ బాధలను చూడడం లేదంటూ కళ్ళు మూసుకొని, తమ గోడును వినట్లేదంటూ చెవులు మూసుకుని, తమ సమస్యలపై మాట్లాడడం లేదని నోరు మూసుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి జి.పద్మ మాట్లాడుతూ, అంగన్వాడి ఉద్యోగులకు సంబంధంలేని శాఖలకు చెందిన పనులను అప్పజెప్పడం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నామని, దీంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ఇప్పుడు ఇచ్చే జీతాలు తమ ఆరోగ్య ఖర్చులకు సరిపోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ శాఖకు సంబంధం లేని పనులను అప్పజెప్పడం ఉపసంహరించుకోవాలని కోరారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు పెద్ద ఎత్తున సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని



లేకపోతే హక్కుల సాధన కొరకు తమ పోరాటాన్ని మరింత విద్యుతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడి ఉద్యోగులు స్వరూప, రమ, సురేఖ, విజయ, రాములమ్మ, సరస్వతి, భూలక్ష్మి, అంజమ్మ, జ్యోతి పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల నుంచి కర్షకుల వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండలంలోని అంగన్వాడీ టీచర్లు నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. శుక్రవారం అంగన్వాడి టీచర్ల సమ్మెకు సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు గ్రామాలలో ప్రభుత్వం



నిర్ణయించిన పనులను చేస్తున్న అంగన్వాడీ టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలన్నారు. ఆయాలకు రూ.15 వేలు పెంచాలన్నారు. అంగన్వాడీ టీచర్లు చాలీచాలని జీతాలతో కాలమెల్ల తీస్తున్నారన్నారు అదేవిధంగా అంగన్వాడి టీచర్లకు శాశ్వత ఉద్యోగం కల్పించి జీతాలను పెంచాలని తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ భద్రయ్య దశరథరెడ్డి మధ్యలో స్వామి, సంపత్ రెడ్డి ఎర్రయ్య మండల అంగన్వాడి టీచర్ల యూనియన్ అధ్యక్షురాలు లక్ష్మి అంగన్వాడీ టీచర్లు ప్రతిభ, మంజుల శ్యామల ఉమర్ సుల్తానా, సునీత అనిత యస్ మనీ వినోద తోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాల సాధన కోసం ప్రజా పోరాటాలకు సిద్ధం

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ సాయుధ పోరాట యోధుల ఆశయ సాధన కోసం ప్రజా పోరాటాలకు సిద్ధమవుదామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. అమరులకు నివాళులర్పించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సాయుధ పోరాట యోధులను మరిచారన్నారు. అమరుల త్యాగాలు వృధా కావన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చేసిందేమీ లేదన్నారు. భూములు పంచిందెవరు, పక్క ఇండ్లు ఇచ్చింది ఎవరనేదీ ప్రజలు చూస్తున్నారన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ తెచ్చింది సీపీఐ పార్టీయేనన్నారు. వరద కాలువ1980లో ప్రారంభమైందని చెప్పారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో గౌరవెల్లికి శంకుస్థాపన 2007లో ఎమ్మెల్యే ఉన్నప్పుడు



రాజశేఖర్ రెడ్డితో కలిసి సిపిఐ ఎమ్మెల్యేగా తాను చేశానన్నారు. బీఆర్ఎస్ నాయకులు చరిత్రను వక్రీకరిస్తారా అని ప్రశ్నించారు. ఎక్కడి కాలువలు అక్కడే ఉంచి నీళ్ల ఇస్తామనడం సిగ్గుచేటన్నారు. ప్రాజెక్టుకే నీళ్ళు పరిమితమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు

- ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన పలుకుల సంఘాలు భారత రాష్ట్ర సమితి పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు గజ్వేల్ నుంచి గెలిచి సీఎం కేసీఆర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన గుర్తు చేశారు. మూడోసారి కూడా గజ్వేల్ నుంచి పోటీ చేయడంతో మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం కేసీఆర్ విజయానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. గజ్వేల్ అభివృద్ధి చూసి ప్రతి ఒక్కరు పార్టీలో చేరుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని



అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాలకు చెందిన 70 మంది కుల సంఘాల చెందిన అధ్యక్ష కార్యదర్శులు భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు యశ్వంత్ రెడ్డి, విజయ్ కుమార్, మోహన్ రెడ్డి, దేవానందం శివారెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామ మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ నుంచి సుమారు 50 మంది శాసనసభ్యులు పద్మా దేవేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మండలంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై దేశెట్టి సిద్ధి రాములు ఆధ్వర్యంలో చేరడం జరిగింది. అదేవిధంగా అడిగిన వెంటనే మైనార్టీ కబరస్థాన్‌కు ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 5 లక్షల ప్రొసిడింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ



దేశెట్టి సిద్ధిరాములు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రాజు ఎంపిటిసి బాల్రెడ్డి కోఆప్షన్ సభ్యులు గౌస్ ఎల్లం యాదవ్, పిట్ల మహేష్, ఎండి అబ్దుల్ వార్డు సభ్యులు హబీబ్, అక్బర్ ఎండి మహమూద్, ఇస్రాపిల్ జాకీర్ ,అలీ బాయ్, ముస్తఫా.తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు రూ.30 వేల విరాళం

నవతెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని పెద్ద గొట్టిముక్కుల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు. శుక్రవారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ.30 వేల విరాళాన్ని రజక సంఘం నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నవీన్, బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు సుధీర్ రెడ్డి, నాయకులు పవన్ గుప్తా, పోచయ్య, కిష్టయ్య, ఆంజనేయులు, సాయికుమార్, మహేష్, మల్లేశం, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నార్సింగి: మండల రజక సంఘం అధ్యక్షుడు రాయిలాపురం శ్రీనివాస్ తన జన్మ దినం సందర్భంగా ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిని హైదరాబాదులోని నివాసంలో కలిసి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే సమక్షంలో జరుపుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో శ్రీనివాస్ విలేఖరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని, సంఖాపూర్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కొరకు తాను తన భూమిని ప్రదానం చేశానని, అట్టి స్థలంలో ఏర్పాటు చేయనున్న ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ప్రదానం చేస్తున్నారని, దానికి కావలసిన రుసుమును చెల్లించారని తెలిపారు. విగ్రహ ప్రదానం చేసినందుకు తాను రజ కుల అందరి తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, సంఖాపూర్ గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్దా గౌడ్, యూత్ అధ్యక్షుడు బొ డ కుమార్, ఉపాధ్యక్షుడు శ్యామ్, సంఖాపూర్‌తాండా యూత్ అధ్యక్షుడు మహిందర్‌సింగ్ పాల్గొన్నారు

## వినాయక నిమజ్జన శోభాయాత్రకు నిఘా

- నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ళు, పోలీసుల భద్రత
- డిజేలకు అనుమతి లేదు
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ పి.రోహిణి ప్రియదర్శిని

నవతెలంగాణ-మెదక్

వినాయక నిమజ్జన శోభాయాత్రకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పి.రోహిణీ ప్రియదర్శిని పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ మెదక్ జిల్లా పరిధిలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకొనుటకుగాను, శాంతి భద్రతలకు సంబంధించిన ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండుటకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిమర్జనం చేసేందుకు క్రేన్ల వినియోగం, సిసి కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూంల ఏర్పాట్లతో పాటు నిమర్జన ప్రదేశంలో గజ ఈతగాళ్ళ నియామకం, విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ నిమజ్జన శోభా యాత్రను కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ చేస్తామన్నారు. అలాగే ఎవరైనా అనుమానస్పద వ్యక్తుల కదలికలు, వస్తువుల సమాచారం తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. వినాయక మండపాల నిర్వహణకు ముందస్తుగా ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమాచారం తెలియజేసెందుకు డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08452-223533, 8712657888 సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే ఏలాంటి పుకార్లను నమ్మరాదన్నారు. అవసరం అనుకుంటే దగ్గరలోని సిబ్బందికిగాని పోలీస్ స్టేషన్‌కుగాని సమాచారం అందజేయాలన్నారు. శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవెర్షన్ ఉంటాయని, ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలన్నారు. డిజెలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదని, గణేష్ మండపాల నిర్వహకులంతా మంచి కండిషన్‌లో ఉన్న వాహనాలను మాత్రమే శోభాయాత్రకు వినియోగించాలని సూచించారు. ఆధ్యాత్మిక వాతావరణం కనిపించే విధంగా చూడాలని, మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనవద్దన్నారు. నిమజ్జన ప్రాంతాలలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతామన్నారు. శోభయాత్ర మార్గంలో వాహనం నుంచి ఎటువంటి రెచ్చగొట్టే ప్రసంగాల నినాదాలు చేయరాదన్నారు. శోభాయాత్ర సమయంలో విద్యుత్ తీగలు విగ్రహాలకు తగలకుండా చూసుకోవాలని, ఇనుప విద్యుత్ స్థంబాలు ఉన్న చోట జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



## ప్రజల సానుభూతి ఉన్న సతీష్ రెడ్డిని గెలిపించుకుంటాం



నవతెలంగాణ-నిజాంపేట: దుబ్బాక నియోజకవర్గంలోని ఏ గ్రామంలో ఎవరికీ ఆపద వచ్చినా వారిని పరామర్శించడంలో సతీష్ రెడ్డి ముందున్నారని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు కోఆర్డినేటర్ రియాకం శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలోని ప్రజల సానుభూతి సతీష్‌రెడ్డికే ఉన్నదన్నారు. రామలింగారెడ్డి చేసిన సేవలు నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయాయని దుబ్బాకలోని చెరువులను మినీ ట్యాంక్ బండ్‌లాగా ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందని, దుబ్బాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకలకు ఆసుపత్రిగా, విద్యార్థుల కోసం స్కూల్ బిల్డింగును కట్టించారన్నారు. నియోజకవర్గంలో 1000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించిన ఘనత రామలింగారెడ్డికే దక్కిందన్నారు. నేడు ఆయన మన మధ్యలో లేకున్నా ఆయన చేసిన పనులు గుర్తుకు వస్తున్నాయన్నారు. నూతనంగా రెండు మండలాలను కూడా ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాయపోల్, నార్సింగి ఈ రెండు మండలాల నాయకులు కార్యకర్తలు ప్రజలు సతీష్ రెడ్డి తోనే ఉన్నారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో సతీష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎస్‌డిఎఫ్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డుకు శుక్రవారం సర్పంచ్ కత్తుల కృష్ణవేణితో కలిసి చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడూరు బాలరాజు, ఎంపీటీసీ ఎలికట్టె శివ శంకర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గర్నెపల్లి చంద్రం, బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పెంబర్ల రాజశేఖర్, వార్డు సభ్యులు మెడబోయిన కుమార్, కొక్కొండ కిష్టయ్య, కవిత,పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి,సుక్కా రెడ్డి,సీఏ రమ, గ్రామ



ప్రజలు పాల్గొన్నారు.









## పురుగుల మందు తాగి మహిళా మృతి

నవతెలంగాణ-పాపన్నపేట

మానసిక పరిస్థితి బాగాలేక ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట మండల పరిధిలో చోటు చేసుకుంది. పాపన్నపేట ఎస్సై మహిపాల్ రెడ్డి సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. చీకోడ్ గ్రామానికి చెందిన మన్నె లక్ష్మి(55) భర్త నారాయణ రెండు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. అప్పటి నుంచి లక్ష్మి పరిస్థితి మానసికంగా బాగాలేక పిచ్చిపిచ్చిగా ప్రవర్తించేది. ఈ నెల 14 నసాయంత్రం పాపన్నపేట చౌరస్తాలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయి ఉంది. ఈ విషయం గమనించిన ఆటో డ్రైవర్లు పోలీసులకు ఫిర్యాదు చేయగా అక్కడి నుంచి అంబులెన్స్‌లో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది .మృతురాలి కుమార్తె నాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరుగుతున్నట్లు ఎస్సై మహిపాల్ రెడ్డి వివరించారు.

## ప్రశాంతంగా టెట్ పరీక్షలు

నవతెలంగాణ-దుబ్బాక

ఉపాధ్యాయ అర్హత (టెట్ -2023) పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం దుబ్బాకలో ఐదు కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (కేసిఆర్ స్కూల్), జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్, గాయత్రి విద్యాలయం, పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో గల మోడల్ స్కూల్, మండల పరిధిలోని రామక్కపేటలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల్లో 1200 మంది అభ్యర్థులు పరీక్షలు రాసే విధంగా ఏర్పాట్లు చేయగా 920 మంది అభ్యర్థులు హాజరైనారని, హాజరు 76.66 శాతం నమోదైందని వివరించారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం

- సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



ఆరోగ్యమే మహా భాగ్యమని, ప్రతినిత్యం యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. వ్యాస మహర్షి యోగ సొసైటీ 14వ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక వ్యాస మహర్షి యోగా కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సంవత్సరం పొడవున యోగా చేయడం ద్వారా ఆరోగ్యం సిద్ధిస్తుందనీ, స్వచ్ఛ, ఆరోగ్య సిద్దిపేట సాధించడంలో వ్యాస మహర్షి యోగ సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మంత్రి హరీష్ రావు సహకారలతో సిద్దిపేటలో ప్రతి వార్డులో నిత్య యోగ సాధనకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలలో జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కొమురవెల్లి అంజయ్య , వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ సద్ది నాగరాజు రెడ్డి, యోగ గురువులు తోట సతీష్ సంధ్య , యోగా సొసైటీ చీఫ్ పాట్రన్స్ చిప్ప ప్రభాకర్, సంతోష్ మాత దేవాలయం చైర్మన్ మంకాల నవీన్ కుమార్, యోగా సొసైటీ సభ్యులు గంగాపురం శ్రీనివాస్ , బస్వరాజ్ కుమార్ , సాయి, లింగమూర్తి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ కోర్సులకు స్పాట్ అడ్మిషన్

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

సిద్దిపేట పప్రభుత్వ ఐటీఐలో వివిధ కోర్సులలో మిగిలిన సీట్లకు ఈ నె ల 20వ తేదీన స్పాట్ అడ్మిషన్ ఉంటుందని ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మి తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై, 1.8.2023 నాటికి పద్నాలుగు సంవత్సరాల వయస్సు పైబడిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో 20వ తేది ఉదయం 11.00 గంటలలోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ధరఖాస్తు చేసుకున్నవారు, ఇంతకు ముందు వివిధ ఫేజులలో దరఖాస్తు చేసి సీటు రాని వారు రిజిస్ట్రేషన్ ఫారంతోపాటు అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 20వ తేది నుంచి 23వ తేది ఉదయం 11.00 గంటల వరకు విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మంత్రిని కలిసిన ఆర్టీసీ ఉద్యోగులు

నవతెలంగాణ-సిద్దిపేట



ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతగా కో ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గ సభ్యులు రవీందర్, నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మౌలానాలు శుక్రవారం మంత్రి హరీష్ రావును కలిసి సన్మానించి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎంయూ రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి దామోదర్, మెదక్ రీజియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు మల్లేశం పాల్గొన్నారు.

## గత 19 సంవత్సరాల నుంచి మట్టి విగ్రహాల పంపిణీ

- శ్రీరామకోటి భక్త సమాజం

నవతెలంగాణ-గజ్వేల్



భగవంతుని సేవే మహా భాగ్యంగా భావించి శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ గత 19సంవత్సరాల నుంచి మట్టి గణపతులను తయారుచేసి పంపిణీ చేస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడారు. మట్టి గణపతులను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సంవత్సరం కూడా పర్యావరణాన్ని గురించి వివరించి, ప్రచారాన్ని నిర్వహించి ప్రతి ఒక్కరికి మట్టి గణపతులను అందజేస్తామన్నారు. ప్లాస్టరఫ్ ప్యారిస్‌తో తయారైన విగ్రహాల వల్ల చేపలు ఇతర జీవరాసులకు ముప్పు కలుగుతుందన్నారు. అందుకే మట్టి గణపతులే శ్రేయస్కరం అన్నారు. గత 19సంవత్సరాల క్రితం 20గణపతులతో ప్రారంభించి నేడు వేలాది గణపతులను తయారుచేసి అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన పేద విద్యార్థి పై చదువుల కోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్: శివంపేట మండల పరిధిలోని సీతారాం తండాకు చెందిన, గిరిజన నిరుపేద విద్యార్థి మధుప్రియ ఉన్నత చదువుల కోసం గురువారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మధుప్రియకు, చేగుంట మండలంలోని బాలికల కస్తూర్బా పాఠశాల హెచ్‌ఎంతో మాట్లాడి సీటు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొట్టిముక్కుల ఉప సర్పంచ్ నవీన్, నాయకులు రాజేందర్ నాయక్, తదితరులు ఉన్నారు.

## నూతన తహసిల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-నిజాంపేట

మండల తహసీల్దార్ సురేష్ కుమార్‌ను కే. వెంకటాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం శాలువాగప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు అక్కల దుబ్బరాజు, గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దయాకర్, పెంటయ్య కల్వకుంట సొసైటీ డైరెక్టర్ మైపాల్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ సిద్దిపేట స్ఫూర్తి ఆధ్వర్యంలో ఇంజనీర్‌కు సన్మానం



నవ తెలంగాణ-సిద్దిపేట

మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ సిద్ది పేట స్ఫూర్తి ద్వారా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విశ్వ ప్రసాద్‌ని సన్మానించారు. నవ సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అమోఘమని క్లబ్ అధ్యక్షులు సామల సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు మామిడాల శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, సత్యానందం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## 20న బహుజన దండయాత్ర సమావేశం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో గురువారం రాత్రి సిద్దిపేట నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ, నంగునూరు మండల ఇంఛార్జి రంగధాం భాను ఆధ్వర్యంలో ఈ నెల 20న జరగబోయే బహుజన దండయాత్రను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈ.ఆర్. మోహన్, సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరు ఉమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20న సిద్దిపేటలో జరిగే బహుజన దండయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ కార్యదర్శి ఆరుట్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు గంధమాల సురేష్, ఉపాధ్యక్షులు గజ్జె భూపాల్, ప్రధాన కార్యదర్శి చిట్యాల నవీన్, కార్యదర్శి చెప్పాలా అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక అభివృద్ధి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికే సాధ్యం



**నవ తెలంగాణ-మిరుదొడ్డి :** దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండం రాజ మహేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషితో దుబ్బాక మరింత అభివృద్ధి చెందుతుందదన్నారు. గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. గ్రామ గ్రామానికి, గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.

## తిప్పారంలో ఉచిత వైద్య శిబిరం

**నవతెలంగాణ-కొండపాక :** కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 90 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఇందులో 30 మందిని చికిత్సల కోసం రెఫర్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీష్ కుమార్ భారీ మెజార్టీతో గెలవాలని పూజలు

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ :** హుస్నాబాద్ ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలవాలని కోరుతూ హుస్నాబాద్ మండలంలోని కూచనపల్లి బీఆర్ఎస్ గ్రామ కమిటీ పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కోడె మొక్కు, ముడుపు చెల్లించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల ఉపాధ్యక్షులు గూళ్ల తిరుపతి, ప్రదాన కార్యదర్శి ఆలుమల్ల ప్రభాకర్ రెడ్డి , కూచనపల్లి గ్రామ సర్పంచ్ కేసిరెడ్డి రామచంద్రారెడ్డి, ,ఉపసర్పంచ్ గూళ్ల మహేష్, కూచనపల్లి గ్రామ బీఆర్ఎస్ అద్యక్షులు గూళ్ల పైడి, రైతు సమన్వయ సమితి అద్యక్షులు మంద సత్య నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు ఐలెని గాలి రెడ్డి కేసిరెడ్డి మాదవరెడ్డి, ఉపాధ్యక్షులు నీరటి రవి, సోయం శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి ముదిరాజ్ సభను విజయవంతం చేయాలి

**నవ తెలంగాణ- గజ్వేల్ :** నేడు సిద్దిపేటలో ఆదివారం జరగబోయే ముదిరాజ్ మహగర్జన ర్యాలీకి ముదిరాజ్ లు అందరూ విధిగా హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్, ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ప్రజ్ఞా గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని ముదిరాజ్ బంధువులు, చదువుకున్న యువతీ యువకులు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు అందరు ముదిరాజ్ ఆత్మగౌరవ చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొరివిక్రిష్ణ సామి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రిప్పల సామి, మర్కుక్ అధ్యక్షుడు కుంటసత్యం,శ్రీ రామ్ క్రిష్ణ, పూదరిరాజలింగం, ఎల్లవెంకటేశం, కదుల్ల దేవేందర్, కాటురాజు, పూదరి నర్సింలు, చింతకాయల సామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

- **జెడ్పీ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ**

నవ తెలంగాణ-మిరు దొడ్డి

విద్యతో పాటు క్రీడల్లో ప్రతి విద్యార్థి రాణించాలని జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి జిల్లా పరిశోధనలతో పాఠశాలలో మండల స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన జట్లకు బహుమతులు అందించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు విద్య ప్రాముఖ్యత కాకుండా క్రీడలు వ్యాయామంతో పాటు అనేక రంగాల్లో ప్రతి విద్యార్థి ముందుండి విజయం సాధించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, సర్పంచ్ భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, జెడ్పిటిసి లక్ష్మీ లింగం, ఎంపీటీసీ ఉమారాణి బాల గౌడ్ ఎంఈఓ ప్రభుదాస్‌తోపాటు వివిధ గ్రామాల



సర్పంచులు ఎంపీటీసీలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

- **గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి**

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటిస్తే 50 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చునని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ తిరుపతి అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రగతి కాలేజీ విద్యార్థులకు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి విద్యార్థిని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగామైనర్ డ్రైవింగ్ చేస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మైన డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమేనన్నారు. వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటు చేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటించాలన్నారు. సేఫ్టీగా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం



భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ నిబంధనలు ఎలా పాటించాలి అనే అంశంపై సిగ్నల్స్ చూపిస్తూ అవగాహన కల్పించారు.స్పీడ్ లేజర్ గన్ ఏ విధంగా పనిచేస్తుంది,డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ ఏ విధంగా పనిచేస్తుంది ప్రాక్టికల్ గా చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి,అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానించిన దేవి రవీందర్

నవతెలంగాణ- కొండపాక

ఉమ్మడి కొండపాక మండలం విలేకరుల నూతన కార్యవర్గం ఏర్పాటు అవ్వడంతో శుభాకాంక్షలు తెలియజేసి మండల వైస్ ఎంపీపీ, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పని చేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సేవలు మరువలేనివనీ కొనియాడారు. ఎండనక వాననక ప్రజలకు ఏదైనా నష్టం కష్టం జరిగినప్పుడు ప్రాణాలకు తెగించి రాత్రింబవళ్లు శ్రమించి అట్టి వార్తను ప్రజలకు తెలియజేసి ప్రజల మన్ననలను పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంచి కోసం నిస్వార్థంగా పనిచేసే వారన్నారు. మండలంలో విలేకరులు నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకొని కలిసి కట్టుగా పనిచేయడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నిమ్మ నర్సింహారెడ్డి(మనం), ఉపాధ్యక్షులుగా గోనె రమేష్ (మన తెలంగాణ) ,కుసుంభ శ్రీనివాస్ రావు (వెలుగు),ప్రధాన కార్యదర్శి దేవి కిరణ్ (వార్త), కోశాధికారిగా జంజీరపు సంజీవ్ (నవ తెలంగాణ), గౌరవ సలహాదారులు గా(చిలుముల వెంకటేశం, నమస్తే తెలంగాణ), సహాయ కార్యదర్శిగా కాసాని బుచ్చిరెడ్డి (ప్రజాపక్షం) ప్రచార కార్యదర్శిగా సావిలి పురుషోత్తం పటేల్ (జన గొంతుక)



ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంగోల్ గ్రామ సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్ చారి మాత్ పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్ సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, రవి, అంకిల్ల కనకా రెడ్డి, వడ్లకొండ శ్రీనివాస్,పాలడుగు బాల్ రెడ్డి,నర్ర సాయి చందర్,సాగర్ గౌడ్,శ్రీహరి,పెద్దంకుల నాగరాజు గౌడ్, భాస్కర్, కృష్ణారెడ్డి, అన్వర్ పాష, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సెప్టెంబర్ 17న జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలని రాణే పరిశ్రమ బి.యం.యస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్ సల్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం హరిత రెస్టారెంట్ వద్ద కార్మికుల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమ దగ్గర 17 సెప్టెంబర్ ఆదివారం జరిగే విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. పనిముట్ల సృష్టికర్త విశ్వకర్మ మన భారత దేశంలో ఏ కులానికి ఏ పనిముట్లు ఉండాలో కనుగొన్నారన్నారు. గొప్ప ఇంజనీర్ విశ్వకర్మ జయంతిని దేశంలో ఉన్న ప్రజలందరూ ఘనంగా పండుగ జరుపుకోవాలని తెలియజేశారు. సెప్టెంబర్ 17ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని జి.ఓ జారీ చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించాలని బి.యం.యస్ తరపున డిమాండ్ చేస్తుందన్నారు. అంతేకాకుండా భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో చేతి వృత్తుల సమాజం కోసం ఈ స్వతంత్ర దినోత్సవం 15



ఆగష్టున ఎర్రకోట నుంచి "విశ్వకర్మ కౌసల్య యోజన" పథకాన్ని ప్రకటించారన్నారు. ఈపథకంతో రూ. 13 వేల కోట్ల, 18 రకాల చేతి వృత్తుల వారికి లబ్ది జరిగిందన్నారు. బీసీ , ఎస్సీ, ఎస్టీ, ఓసి, మైనార్టీ ప్రజలందరికి లబ్ది చేకూరే విధంగా 17 సెప్టెంబర్ రోజున ఈ పథకం ప్రారంభిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు బి.రాములు, టి.శ్రీనివాస చారి, కె.భాస్కర్, యండి.ఇమామోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన రజక సంఘము నాయకులు

**నవతెలంగాణ-జగదేవపూర్ :** సీఎం కెసిఆర్ గజ్వేల్‌లో హైట్రిక్ ఖాయం అని రాష్ట్ర యఫ్ డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అని అన్నారు. జగదేవపూర్ మండలం పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన 60 మంది రజకులు శుక్రవారంనాడు పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బీఆర్‌యస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్,బీ ఆర్ యస్ మండల ప్రధాన కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, వట్టిపల్లి బీ ఆర్ యస్ గ్రామ అధ్యక్షులు భూమ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీ ఆర్ యస్ తీర్థం పుచ్చుకున్నారు. బీ ఆర్ యస్‌లో చేరిన వారికీ గులాబీ కండువా కప్పిపార్టీ లోకి ఆహ్వానిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు సబ్బండ వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు కూడా అందుతున్న సంక్షేమ పథకాలు చూసి



బీఆర్‌యస్‌లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా అధ్యక్షులు భూమా దేవధానం, బీఆర్‌యస్ మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మండల యస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి కొలిప్యాక రాములు, రజకులు గణేష్, నర్సిములు, కర్ణాకర్, చెంద్రయ్య, బాలమణి అండాలు, యాదవ్వ వికలాంగుల జిల్లా అధ్యక్షులు భూమా దేవధానం, యం. సూరి, శివారెడ్డి, వికలాంగుల జిల్లా అధ్యక్షులు భూమా దేవదానం పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం సాగించాలి

**నవతెలంగాణ-దుబ్బాక రూరల్ :** ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసే ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని మన కోసం కేఆర్ఆర్ పౌండేషన్ అధినేత కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి సూచించారు. కేఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం



దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత కోమటి రెడ్డి రజనీకాంత్ రెడ్డి అప్పనపల్లిలో 200 మంది ద్విచక్ర వాహానాదారులకు హెల్మెట్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుంచి బయటపడేందుకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందనీ వాహనదారులకు ఆయన వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మె ట్లు లేకుండా ప్రయాణించడం వల్ల చాలా మంది ప్రమాదాల భారీన గాయపడగా మరికొంత మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని మన కోసం-కేఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కోసమే తాను ఉచిత హెల్మెట్లను పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పనపల్లి సర్పంచ్ దుంపటి పోషాద్రి, ఎంపీటీసీ చిర్ర యాదగిరి, దేవిరెడ్డి, మూర్తి కరుణాకర్ రెడ్డి,రఘోత్తంపల్లి సర్పంచ్ రెడ్డి దేవి రెడ్డి, కొండి రాజు, గూడా రాజిరెడ్డి,కేఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.